




# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక






హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 193, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, మంగళవారం - 20 - ఆగష్టు - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## అన్నా క్యాంటీన్లకు భారీ విరాళం



- రాష్ట్రవ్యాప్తంగా వాటిని అందుబాటులోకి తీసుకొచ్చింది కూటమి ప్రభుత్వం
- అయిదు రూపాయల భోజనం కోసం స్థానికులు బారులు తీరి నిల్చుంటున్నారు
- అయిదు రూపాయలకు ఉదయం టిఫిన్, 10 రూపాయలకు మధ్యాహ్నం, రాత్రి వేళ భోజనం

అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. ఇటీవలే మిగతా..2లో

## మంకీపాక్స్ కలవరం..
## రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్

- తాజాగా మరో వైరస్ మానవాళిని భయపెడుతోంది
- ఈ వైరస్‌పై ఇప్పటికే అలర్ట్ అయిన డబ్ల్యూహెచ్‌వో ఎమర్జెన్సీని
- 15,600 మంకీపాక్స్ కేసులు నమోదు అయ్యాయని అధికారులు




వివరాలు 2లో..

ఢిల్లీ: కరోనా వైరస్ ప్రపంచ దేశాలను ఎంతలా అతలా కుతలం చేసిందో అందరికీ తెలిసిందే. మిగతా..2లో

## అంతరిక్షంలో అంతుచిక్కని బ్రహ్మపదార్థం
## : వేగం గంటకు 16 లక్షల కిలోమీటర్లు.. భూమి వైపు

అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన ఏ చిన్న వార్తయినా ఆసక్తి రేపుతుంది



వివరాలు 2లో..

ఢిల్లీ : అంతరిక్షం..అద్భు తాల మ యం. పరిశోధించే కొద్దీ- కొత్త సంగతులు వెలుగులోకి వస్తూనే ఉం టాయి. అంతరిక్ష పరి శోధనలకు సంబంధించిన ఏ చిన్న వార్తయినా ఆసక్తి రేపుతుంది.

## రేవంత్ సర్కార్ కి రేటింగ్ అదిరింది !

- కాంగ్రెస్ ని తెలంగాణా ఏర్పడిన పదేళ్ళ తరువాత ప్రజలు గెలిపించారు
- హామీలను తుచ తప్పకుండా అమలు చేస్తూ ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెస్ కి జనం నిండు మద్దతు
- ప్రభుత్వం ప్రజలు పెట్టుకున్న అంచనాలను దాటి ముందుకు వెళ్ళింది
- కాంగ్రెస్ క్యాడర్ అంతా కలసి ఉత్తమమైన పాలన అందించింది



2లో

హైదరాబాద్ :తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చి జనం కలం నిజం చేసిన కాంగ్రెస్ ని తెలంగాణా ఏర్ప డిన పదేళ్ళ తరువాత ప్రజలు గెలి పించారు. అలా చూస్తే కనుక ఎన్నో ఆశలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన ఎనిమిది నెలలలో ప్రజా విశ్వాసం చూర గొందా లేదా అన్న చర్చ అయితే ఉంది. కానీ తాజాగా వచ్చిన ఒక సర్వేను చూస్తే కనుక మిగతా..2లో

## హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే
## బాలినేని పిటిషన్.. విచారణ వాయిదా



- అసెంబ్లీ పరిధిలో 12 పోలింగ్ కేంద్రాల్లో ఓట్ల రీ వెరిఫికేషన్ కొనసాగుతోంది
- బాలినేని విజ్ఞప్తితో ఈవీఎంలను ఎన్నికల సంఘం అధికారులు రీ చెక్
- సోమవారం భాగ్యనగర్‌లోని ఈవీఎం కేంద్రం వద్ద రీవెరిఫికేషన్ కొనసాగుతోంది

అమరావతి : ప్రకాశం జిల్లా ఒంగోలు అసెంబ్లీ పరిధిలో 12 పోలింగ్ కేంద్రాల్లో ఓట్ల రీ వెరిఫికేషన్ కొనసాగుతోంది. మిగతా..2లో

## కోల్?కతాలో ట్రైనీ డాక్టర్ రేప్ కేసు..
## ప్రధానికి పద్మ అవార్డు గ్రహీత వైద్యుల లేఖ




- వైద్యుల రక్షణకు మరింత కఠిన చట్టాలు తేవాలని అభ్యర్థన
- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు
- దురాగతాలను అడ్డుకోవడానికి పటిష్టమైన చర్యలు అవసరం

న్యూఢిల్లీ, వెలుగు: కోల్?కతాలో రెసిడెంట్ డాక్టర్ పై జరిగిన రేప్, అత్యాచార ఘటనపై జోక్యం చేసుకోవాలని 71 మంది పద్మ అవార్డు గ్రహీత వైద్యులు ప్రధాని మోదీకి లేఖ రాశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

## రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అభిషేక్ మను సింఘ్వి



2లో

- కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వి నామినేషన్ దాఖలు
- అభిషేక్ సింఘ్వీ ఎన్నిక ఏకగ్రీవం కావాలని కోరుకుంటున్నాను
- మన రాష్ట్రానికి అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని మంత్రి ఉత్తమ్

హైదరాబాద్ : తెలంగాణ నుంచి కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వి నామినేషన్ దాఖలు చేశారు. మిగతా..2లో

## ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటా: జగన్



- అక్కచెల్లెమ్మలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన జగన్
- ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆకాంక్ష
- కుటుంబాలకు మంచి భవిష్యత్తును అందించడంలో అక్కచెల్లెమ్మలదే కీలక పాత్ర అని వ్యాఖ్య

అమరావతి : దేశ వ్యాప్తంగా సోదర సోదరీ మణులంతా రాఖీ పండుగ జరుపు కుంటు న్నారు.

## రుణమాఫీ కాలేదన్న
## రైతులను అరెస్ట్ చేస్తారా?

- రుణమాఫీ కాలేదని నిరసన వ్యక్తం చేస్తున్న రైతులను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అన్న హరీశ్ రావు
- నిరసనలు, ఆందోళనలు చేయవద్దనడం హక్కులను కాలరాయడమేనని మండిపాటు
- రైతన్నలపై పెట్టిన కేసులను ఉప సంహరించుకోవాలని డిమాండ్




వివరాలు 2లో..

హైదరాబాద్ : ప్రజాపాలన అని ప్రచారం చేసు కుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం అప్రజా స్వామిక విధానాలను అనుసరించడం సిగ్గుచేటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట

## నా ప్రియమైన తెలుగింటి ఆడపడుచులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు



- తెలుగుదేశం పార్టీ ఆది నుంచి ఆడపడుచుల పక్షపాతి అన్న ఏపీ సీఎం
- మహిళల అభ్యున్నతకి ఎన్నో కార్యక్రమాలు తీసుకొచ్చామన్న చంద్రబాబు
- సోషల్ మీడియా వేదికగా రాఖీ శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి

## తెలంగాణను వీడనంటున్న వరుణుడు..
## పలు జిల్లాల్లో నేడు భారీ వర్షాలు...



- ఈ భారీ వర్షాలకు నగరంలోని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి
- మరో మూడు రోజులు పాటు భారీ వర్షాలు పడే సూచనలున్నట్లు అధికారులు
- పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది
- పొలం పనులకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరారు

హైదరాబాద్ : తెలంగాణలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. పలు జిల్లాల్లో మిగతా..2లో

# కూటమి ఫస్ట్ బడ్జెట్ అపుడే...

## తొలిసారి ప్రవేశపెట్టే బడ్జెట్ లో అమరావతి రాజధాని హైలెట్



అమరావతి : ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక పూర్తిస్థాయి బడ్జెట్ ని ప్రవేశపెట్టలేదు అన్నది తెలిసిందే. జూలై నెలలో మరో నాలుగు నెలల కోసం ఓటాన్ అకౌంట్ కి గవర్నర్ అనుమతి తీసుకుని ఆర్డినెన్స్ ని తెచ్చింది. అయితే ఈ ఏడాది ఇంకా బిగిసి ఆరేడు నెలలు ఉంది. బడ్జెట్ ని ప్రవేశ పెట్టకపోతే దేశ చరిత్రలోనే ఏపీలో కొత్త హిస్టరీ క్రియేట్ చేస్తుంది అని అంటున్నారు. అది నెగిటివ్ గా కూడా స్ప్రెడ్ అయ్యే ప్రమాదం ఉంది అని అంటున్నారు. ముఖ్యంగా ఏపీలో ఇన్వెస్ట్మెంట్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు పెద్ద ఎత్తున చేస్తోంది. కూటమి ప్రభుత్వం బడ్జెట్ నే ప్రవేశపెట్ట లేకపోయింది అంటే దాని కంటే బాడ్ ఇమేజ్ వేరొకటి ఉండదని అంటున్నారు. అందుకే బడ్జెట్ ని మరో ఆరు నెలలకు పూర్తి స్థాయిలో



2లో

ప్రవేశపెట్టాలని కూటమి ప్రభుత్వం డిసైడ్ అయింది అని అంటున్నారు. వివిధ శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను ఈ నెలాఖరులోగా పంపాలని కూడా అందుకే కోరారని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే బడ్జెట్ కోసమే చంద్రబాబు తాజాగా ఢిల్లీ వెళ్లారని అంటున్నారు. కేంద్రం చేసే సాయం కనుక కచ్చితంగా అవగాహన లోకి వస్తే బడ్జెట్ లో మిగతా..2లో

> జూలై నెలలో మరో నాలుగు నెలల కోసం ఓటాన్ అకౌంట్ కి గవర్నర్ అనుమతి తీసుకుని ఆర్డినెన్స్ ని తెచ్చింది. అయితే ఈ ఏడాది ఇంకా బిగిసి ఆరేడు నెలలు ఉంది. బడ్జెట్ ని ప్రవేశ పెట్టకపోతే దేశ చరిత్రలోనే ఏపీలో కొత్త హిస్టరీ క్రియేట్ చేస్తుంది అని అంటున్నారు. అది నెగిటివ్ గా కూడా స్ప్రెడ్ అయ్యే ప్రమాదం ఉంది అని అంటున్నారు.

## మెరుపులు ఎన్నో !

- బడ్జెట్ ని ప్రవేశ పెట్టకపోతే దేశ చరిత్రలోనే ఏపీలో కొత్త హిస్టరీ క్రియేట్ చేస్తుంది
- ముఖ్యంగా ఏపీలో ఇన్వెస్ట్మెంట్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు పెద్ద ఎత్తున చేస్తోంది
- ఈ ఏడాదిలోగా సూపర్ సిక్స్ హామీలు ఎన్ని నెరవేర్చగలం అన్నది కూడా స్టడీ
- ఈ బడ్జెట్ లో సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్ద పీట

# అన్నా క్యాంటీన్లకు భారీ విరాళం

మొదటి పేజి తరువాయి

తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం.. ఇటీవలే అన్నా క్యాంటీన్లను పునః ప్రారంభించింది. రాష్ట్రవ్యాప్తంగా వాటిని అందుబాటులోకి తీసుకొచ్చింది. కృష్ణా జిల్లా గుడివాడలో ఇటీవలే చంద్రబాబు, ఆయన భార్య నారా భువనేశ్వరి తొలి క్యాంటీన్‌ను ప్రారంభించారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఏర్పాటయిన తొలి క్యాంటీన్ ఇదే. దీనికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోంది. అయిదు రూపాయల భోజనం కోసం స్థానికులు బారులు తీరి నిల్చుంటున్నారు. తొలిదశలో రాష్ట్రవ్యాప్తంగా 100 అన్నా క్యాంటీన్లను ప్రారంభించాలంటూ చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. తమ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దశలవారీగా రాష్ట్రంలో అన్న క్యాంటీన్లను పునరుద్ధరిస్తామంటూ ఎన్నికల సమయంలో చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హామీలను సైతం ఇచ్చిన విషయం తెలిసిందే. వాటి పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలపై చంద్రబాబు తొలి సంతకం చేశారు కూడా. అన్నా క్యాంటీన్ల కాన్సెప్ట్‌ను తమిళనాడు తొలిసారిగా అమలు చేసింది. దివంగత ముఖ్యమంత్రి జయలలిత దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అయిదు రూపాయలకు ఉదయం టిఫిన్, 10 రూపాయలకు మధ్యాహ్నం, రాత్రి వేళ భోజనాన్ని అందించాలనే ఉద్దేశంతో అమ్మ క్యాంటీన్లు పేరుతో వాటిని ఏర్పాటు చేసింది అప్పట్లో. దీన్ని 2018లో చంద్రబాబు ప్రభుత్వం ఏపీలో అమలు చేసింది. 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం వల్ల అవి మూతపడ్డాయి. దీన్ని పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దీనికి అనుగుణంగా అన్నా క్యాంటీన్లు రాష్ట్రంలో ఏర్పాటు కానున్నాయి. అన్న క్యాంటీన్ల నిర్వహణ కోసం పెద్ద ఎత్తున విరాళాలు అందుతున్నాయి. మొన్నటికి మొన్న చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కోటి రూపాయల మొత్తాన్ని విరాళంగా అందజేశారు. ఈ మొత్తంతో కూడిన చెక్కును మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, అక్షయపాత్ర నిర్వాహకులకు అందజేశారు. తాజాగా లోక్‌సభ మాజీ సభ్యుడు గోకరాజు గంగరాజు అన్నా క్యాంటీన్ల నిర్వహణ కోసం కోటి రూపాయల విరాళాన్ని అందించారు. ఈ మొత్తంతో కూడిన చెక్కును ఆయన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలను తెలియజేశారు నారా లోకేష్.

# కోల్ కతాలో ట్రైనీ డాక్టర్ రేప్ కేసు..
# ప్రధానికి పద్మ అవార్డు గ్రహీత వైద్యుల లేఖ

మొదటి పేజి తరువాయి

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం పద్మ అవార్డు గ్రహీత వైద్యులు ప్రధాని మోదీకి లేఖ రాశారు. కోల్ కతా ఘటనతో వేదనకు గురై ఈ లేఖ రాస్తున్నట్టు తెలిపారు. ఇటువంటి దురాగతాలను అడ్డుకోవడానికి పటిష్టమైన చర్యలు అవసరమని చెప్పారు. ఇప్పటికే ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయడం, లైంగిక హింసకు పాల్పడేవారికి కఠిన శిక్షలు పడేలా చేయాలని పేర్కొన్నారు. ప్రధానంగా ఆరోగ్య సంరక్షణ కార్మికుల రక్షణ కోసం ఒక ప్రత్యేక చట్టాన్ని రూపొందించి త్వరగా దించి త్అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. వైద్యులు, వైద్య నిపుణులు, వైద్య సంస్థలపై దాడులను నివారించడానికి ఉద్దేశించిన హింస నిరోధక బిల్లు-2019 సిద్ధంగా ఉన్నప్పటికి పార్లమెంటు ఆమోదం పొందలేదని గుర్తు చేశారు. అలాగే ఆరోగ్య సంరక్షణ కార్మికులపై మానసిక, శారీరక హింసకు పాల్పడే వారికి కఠినమైన శిక్ష విధించేలా ప్రతిపాదిత ఆర్డినెన్స్/బిల్లు తేవాలని కోరారు. ఇలాంటి కేసులను న్యాయస్థానాలు వేగంగా పరిష్కరించాలని, ఈ నేరాలను నాన్‌బెయిలబుల్ కేసులుగా పరిగణించాలని రిక్వెస్ట్ చేశారు.

# నా ప్రియమైన తెలుగింటి ఆడపడుచులకు
# రాఖీ పండుగ శుభాకాంక్షలు

ఢిల్లీ : దేశవ్యాప్తంగా రక్షా బంధన్ సందడి నెలకొంది. రక్తం పంచుకుపుట్టిన సోదరులు, సోదర భావాన్ని పంచుకుంటున్నవారికి రాఖీలు కట్టేందుకు అక్కాచెల్లెమ్మలు సిద్ధమయ్యారు. ఇక సోషల్ మీడియా వేదికగా రక్షా బంధన్ శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతోంది. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రియమైన తెలుగింటి ఆడపడుచులకు, అనునిత్యం ఆశీస్సులు కురిపించే అక్కచెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు అని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు.

చంద్రబాబు శుభాకాంక్షలు ఇవే..

"ప్రియమైన తెలుగింటి ఆడపడుచులకు, అనునిత్యం ఆశీస్సులు కురిపించే అక్కచెల్లెళ్లకు రాఖీ పండుగ శుభాకాంక్షలు. తెలుగుదేశం పార్టీ ఆది నుంచి ఆడపడుచుల పక్షపాతి. మహిళలకు ఆస్తిలో సమా కల్న హపించడమేక్కులు కాకుండా ప్రభుత్వపరంగా ఇచ్చే పథకాలను, ఆస్తులను మహిళల పేరు పైనే ఇచ్చే సంస్కరణ తెచ్చింది కూడా తెలుగుదేశమే. మహిళా సాధికారత కోసం 'డ్వాక్రా' సంఘాలు, బాలికా విద్యకు ప్రోత్సాహం, స్థానిక సంస్థలలో మహిళలకు రిజర్వేషన్లు వంటి విప్లవాత్మక నిర్ణయాలతో మహిళా సంక్షేమం కోసం కృషిచేశాం. ఆడబిడ్డల ఆత్మగౌరవం, భద్రత, అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటిస్తూ... ఈ 'రక్షాబంధన్' సమయంలో మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ మీకు అన్నివేళలా, అన్నివిధాల అండగా ఉంటానని హామీ ఇస్తున్నాను" అని చంద్రబాబు పేర్కొన్నారు.

# తెలంగాణను వీడనంటున్న వరుణుడు..
# పలు జిల్లాల్లో నేడు భారీ వర్షాలు...

మొదటి పేజి తరువాయి

పలు జిల్లాల్లో నేడు భారీ వర్షాలు పడుతున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ భారీ వర్షాలకు నగరంలోని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. నేటి తెల్లవారు జాము నుంచే నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది. భాగ్యనగరంలో మరో మూడు రోజులు పాటు భారీ వర్షాలు పడే సూచనలున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఉత్తర కర్ణాటకను ఆనుకొని ఉన్న తెలంగాణ ప్రాంతంలో ఆవర్తనం విస్తరించి ఉండడంతో, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఇక, నగరంలోరి పలు జిల్లాలకు రెయిన్ అలర్ట్ కూడా జారీ చేసింది. నేడు పట్టణంలోని మహబూబాబాద్, అదిలాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, జనగాం జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నట్లు వాతావరణ శాఖ భావిస్తోంది. ఈ మేరకు ఐఎండీ ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ కూడా జారీ చేసింది. వీటితోపాటు సంగారెడ్డి, కామారెడ్డి, రంగారెడ్డి, సిద్ధిపేట, మెదక్, వికారాబాద్, యాదాద్రి, హైదరాబాద్, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే ఛాన్స్ ఉన్నట్లు అధికారులు తెలిపారు. వర్షాలతోపాటు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీచే అవకాశాలు ఉన్నాయని ఐఎండీ పేర్కొంది.

ప్రజలకు సూచనలు..

ఇక, నేడు రేపు, ఎల్లుండి తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ భావిస్తోంది. వర్షం, ఈదురుగాలులతోపాటు ఉరుములు, మెరుపులు కూడా వచ్చే అవకాశం ఉందంటున్నాయి. ఈ వర్షాలు పడే సమయంలో ప్రజలు కాస్తఅప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా రైతులకు పలు సూచనలు చేశారు. పొలం పనులకు వెళ్లేవారు తగు జాగ్రత్తలు పాటించాలని అధికారులు కోరారు.

# మంకీపాక్స్ కలవరం.. రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్

మొదటి పేజి తరువాయి




ఎంతోమంది కరోనా బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. ఆ భయానక పరిస్థితులను తలుచుకుంటేనే ఇప్పటికీ గుండెల్లో గుబులు పుడుతుంది. అయితే.. కరోనా వైరస్ మానవాళిని విడిచిపెట్టలేదు. కొత్త రూపాల్లో వెంటాడుతూనే ఉంది. గతంలో మాదిరిగా ఎఫెక్ట్ లేకపోయినా.. ఎంతోకొంత ప్రభావం చూపుతూనే ఉంది. తాజాగా మరో వైరస్ మానవాళిని భయపెడుతోంది. ఆఫ్రికా దేశాల్లో శరవేగంగా వ్యాపించిన మంకీపాక్స్ వైరస్ ఖండాలకు పాకుతోంది. ఈ వైరస్‌పై ఇప్పటికే అలర్ట్ అయిన డబ్ల్యూహెచ్‌వో ఎమర్జెన్సీని ప్రకటించింది. ప్రపంచ దేశాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తాజాగా మంకీపాక్స్ వైరస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ అత్యవసరం సమావేశం అయ్యారు. ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ పీకే మిశ్రా నేతృత్వంలోని అధికారుల బృందంతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మంకీపాక్స్‌ని ఎలా ఎదుర్కోవాలనే విషయంపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రాలకు కీలక సూచనలు చేశారు. రాష్ట్రాల్లో టెస్టింగ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి.. వ్యాధిని త్వరగా గుర్తించేలా చర్యలు చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ అధికారులకు సూచించించారు. అయితే.. వరల్డ్ వైడ్‌గా ఇప్పటిదాకా 15,600 మంకీపాక్స్ కేసులు నమోదు అయ్యాయని అధికారులు ప్రధానికి చెప్పారు. అలాగే 537 మరణాలు ఉన్నాయన్నారు. ఇక దేశంలో మాత్రం భారత్‌లో ఈ ఏడాది ఒక్క కేసు కూడా నమోదు కాలేదని ప్రధాని నరేంద్ర మోదీ అధికారులతో అన్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఇలాంటి కేసులను సత్వరమే గుర్తించేందుకు పర్యవేక్షణ పెంచి, సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ప్రధాని నరేంద్ర మోదీ. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 32 ల్యాబ్‌లను సిద్ధంగా ఉన్నాయని, వ్యాధిని అడ్డుకోవడానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. అలాగే మంకీపాక్స్ వ్యాధి లక్షణాలను గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని చెప్పారు.

# కూటమి ఫస్ట్ బడ్జెట్ అపుడే...మెరుపులు ఎన్నో !

మొదటి పేజి తరువాయి



జూలై నెలలో మరో నాలుగు నెలల కోసం ఓటాన్ అకౌంట్ కి గవర్నర్ అనుమతి తీసుకుని ఆర్డినెన్స్ ని తెచ్చింది. అయితే ఈ ఏడాది ఇంకా బిగిసి ఆరేడు నెలలు ఉంది. బడ్జెట్ ని ప్రవేశ పెట్టకపోతే దేశ చరిత్రలోనే ఏపీలో కొత్త హిస్టరీ క్రియేట్ చేస్తుంది అని అంటున్నారు. అది నెగిటివ్ గా కూడా స్ప్రెడ్ అయ్యే ప్రమాదం ఉంది అని అంటున్నారు. ముఖ్యంగా ఏపీలో ఇన్వెస్ట్మెంట్ల కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు పెద్ద ఎత్తున చేస్తోంది. కూటమి ప్రభుత్వం బడ్జెట్ నే ప్రవేశపెట్ట లేకపోయింది అంటే దాని కంటే బాడ్ ఇమేజ్ వేరొకటి ఉండదని అంటున్నారు. అందుకే బడ్జెట్ ని మరో ఆరు నెలలకు పూర్తి స్థాయిలో ప్రవేశపెట్టాలని కూటమి ప్రభుత్వం డిసైడ్ అయింది అని అంటున్నారు. వివిధ శాఖల నుంచి బడ్జెట్ ప్రతిపాదనలను ఈ నెలాఖరులోగా పంపాలని కూడా అందుకే కోరారని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే బడ్జెట్ కోసమే చంద్రబాబు తాజాగా ఢిల్లీ వెళ్లారని అంటున్నారు. కేంద్రం చేసే సాయం కనుక కచ్చితంగా అవగాహన లోకి వస్తే బడ్జెట్ లో కొత్త మెరుపులు మెరిపించవచ్చు అని ఆలోచిస్తున్నారు.

ఈసారి బడ్జెట్ ని ఎలా తీర్చిదిద్దాలి ఏఏ అంశాలను ప్రాధాన్యతలుగా తీసుకోవాలి అన్న దాని మీద చర్చించేందుకు రాష్ట్ర కేబినెట్ ఈ నెల 28న మీట్ అవుతుందని అంటున్నారు. ఇక ఈ బడ్జెట్ లో సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్ద పీట వేస్తారు అని అంటున్నారు. ఈ ఏడాదిలోగా సూపర్ సిక్స్ హామీలు ఎన్ని నెరవేర్చగలం అన్నది కూడా స్టడీ చేస్తున్నారు. ఈ దసరా నాటికి ఉచిత బస్సు సదుపాయం మహిళలకు కల్పించాలని ఆలోచిస్తున్నారు. అలాగే ఉచిత గ్యాస్ సిలెండర్లను ఏడాదికి మూడు అన్నవి కూడా కేంద్ర సాయంతో అమలు చేయడం కోసం చూస్తున్నారు. అదే విధంగా రైతు భరోసాని ఏకంగా సంక్రాంతికి మార్చి ఇవ్వాలని చూస్తునారు. సంక్రాంతి రైతుల పండుగ కాబట్టి సెంటిమెంట్ కూడా వర్కౌట్ అవుతుందని యోచిస్తున్నారు. అలాగే మరో నాలుగైదు నెలలకు ఆ హామీ అమలు చేయడం ద్వారా భారాన్ని అప్పటికి మోయగలిగే స్థితికి ఏపీ ఖజానా రావచ్చు అని అంచనా వేస్తున్నారు. ఇక టీడీపీ కూటమి ప్రభుత్వం తొలిసారి ప్రవేశపెట్టే బడ్జెట్ లో అమరావతి రాజధాని హైలెట్ గా ఉండబోతోంది అని అంటున్నారు. అమరావతి రాజధానికి ఇప్పటికే 15 వేల కోట్ల రూపాయల రుణాన్ని అందించేందుకు ప్రపంచ బ్యాంకు ఆమోదముద్ర తెలిపిన సంగతి తెలిసిందే. ఆ నిధులతో ఒక స్టేజ్ దాకా అమరావతిని తేవచ్చు. దాంతో పాటు కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు కేంద్రం సైతం అంగీకరిస్తున్న నేపథ్యం ఉంది. ఏపీ ప్రభుత్వం తన పలుకుబడితో పెట్టుబడులను ఎటూ ఆహ్వానిస్తోంది. అలాగే చాలా సంస్థలకు భూములను కూడా ఇస్తోంది. దాంతో అమరావతి రానున్న మూడు నాలుగేళ్లలో ఒక రూపునకు షెపునకూ వస్తుందని అంటున్నారు. ఈ విషయాలనే అడ్జేట్ లో చెప్పడం ద్వారా ఏపీ ప్రజలలో కొత్త ఆశలను రేకెత్తిస్తారు అని అంటున్నారు. అలాగే చంద్రబాబు తాజా ఢిల్లీ పర్యటనలో పోలవరం నిధులకు సంబంధించి కూడా ఒక క్లారిటీ వచ్చింది అని అంటున్నారు. తొందరలో కేంద్ర కేబినెట్ సమావేశమై పోలవరం ప్రాజెక్ట్ కి సంబంధించి సవరించిన అంచనా వ్యయనికి ఆమోదముద్ర వేస్తే ఇక నిధుల వరద పారుతుందని అంటున్నారు. ఆ విషయంలో కూడా ఒక అవగాహన వస్తే బడ్జెట్ లో దానిని కూడా పెట్టి పోలవరం ఎపుడు పూర్తి చేస్తామో కూడా కూటమి ప్రభుత్వం ప్రజలకు చెప్పనుంది అని అంటున్నారు. మొత్తానికి చూస్తే కూటమి బడ్జెట్ కాస్తా లేట్ అయినా లేటెస్ట్ గా అనేక సంచలనాలతోనే ఉంటుందని అంటున్నారు. సెప్టెంబర్ లో బడ్జెట్ సెషన్ కోసం ఇపుడు కూటమి సర్కార్ గట్టి కసరత్తునే చేస్తోంది అని అంటున్నారు.

# రేవంత్ సర్కార్ కి రేటింగ్ అదిరింది !

మొదటి పేజి తరువాయి

అలా చూస్తే కనుక ఎన్నో ఆశలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన ఎనిమిది నెలలలో ప్రజా విశ్వాసం చూర గొందా లేదా అన్న చర్చ అయితే ఉంది. కానీ తాజాగా వచ్చిన ఒక సర్వేను చూస్తే కనుక కాంగ్రెస్ టాప్ ర్యాంక్ కి సాధించింది. అంతే రేవంత్ రెడ్డి సర్కార్ కి అదిరి పోయే రేటింగ్ ని ఇస్తూ జనాలు జై కొట్టేశారు. ఇచ్చిన హామీలను తుచ తప్పకుండా అమలు చేస్తూ ప్రణాళికబద్ధంగా ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెస్ కి జనం నిండు మద్దతు ప్రకటించారు. ఒక వైపు సంక్షేమం మరో వైపు అభివృద్ధితో కాంగ్రెస్ తెలంగాణను పరుగులు పెట్టిస్తోందని కూడా అశీర్వదించారు. ముఖ్య మంత్రిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వ పనితీరుకు 72 శాతం మంది తెలంగాణ వాసులు సంతృప్తి వ్యక్తం చేయడం విశేషం. కాంగ్రెస్ పార్టీ పట్ల పూర్తి విశ్వాసంతో ప్రజలు ఉన్నారని కూడా పల్స్ ఆఫ్ పీపుల్ అనే సర్వే ద్వారా వెల్లడైంది. ఈ సర్వేను తెలంగాణా కాంగ్రెస్ పార్టీ నేతలు అంతా ఫుల్ జోష్ తో ఆహ్వానిస్తున్నారు. ఇది తమ ప్రభుత్వ కమిట్మెంట్ కి నిదర్శనం అని వారు అంటున్నారు. కేవలం ఎనిమిది నెలల స్వల్ప వ్యవధిలో తెలంగాణాలో ప్రభుత్వం ప్రజలు పెట్టుకున్న అంచనాలను దాటి ముందుకు వెళ్ళిందని అంటున్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను చిత్తశుద్ధితో నెరవేర్చింది అని అంటున్నారు. అలాగే ప్రజా పాలన అన్న మాటను పూర్తి దృఢ నిశ్చయంతో అమలు చేస్తోందని అగ్ని న్యూస్ సర్వీస్ ఇటీవల నిర్వహించిన సర్వేలో స్పష్టం అయింది. దీని మీద తెలంగాణాకు చెందిన కీలక నేతలు స్పందిస్తూ భేషైన పాలన అందిస్తున్నామని అన్నారు. రేవంత్రెడ్డి నాయాకత్వానికి కాంగ్రెస్ జాతీయ నాయ కత్వం దిశా నిర్దేశానికి పడిన మార్కులుగా ఈ సర్వే ఫలితాలను వారు చెబు తున్నారు. తెలంగాణా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ పనిచేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంతోంలో కాంగ్రెస్ క్యాడర్ అంతా కలసి ఉత్తమమైన పాలన అందించింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్ ని అందరూ గర్వించే విధంగా ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతుందని కూడా ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సిద్ధాంతాలు పెద్దల మార్గదర్శకత్వానికి లభించిన మెప్పుగా కూడా పేర్కొన్నారు. తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ, తాజాగా వచ్చిన సర్వే ప్రభుత్వానికి ఎంతో పాజిటివ్ గా ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అనేక హామీలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుందని ఆయన చెప్పారు. అభివృద్ధితో పాటు సంక్షేమం అమలు చేయడమే కాంగ్రెస్ సాధించిన విజయం అని అన్నారు. కాంగ్రెస్ పాలన అంటేనే టీం వర్క్ అని చెప్పారు. అతి తక్కువ వ్యవధిలో కాంగ్రెస్ ప్రభుత్వం మంచి ఫలితాలు సాధించింది అని తెలంగాణా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఒక వైపు లోక్ సభ ఎన్నికల వల్ల ఎన్నికల కోడ్ తో కొన్ని నెలలు పోయినా అతి తక్కువ సమయంలోనే తమ ప్రభుత్వానికి మంచి మార్కులు ప్రజలు వేసారు అని అన్నారు. ప్రభుత్వం బాగా పనిచేసిందిఅని ప్రజలు మెచ్చడం గ్రేట్ అన్నారు. మహిళలు, యువత, రైతులు ప్రభుత్వ ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల కోసం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజలకు మేలు చేసేవిగా ఉన్నాయి అన్నారు. రైతులకు ఒక్కొక్కరికీ రెండు లక్షల దాకా రుణ మాఫీచేయదం ఒక చారిత్రాత్మకమైన నిర్ణయమని ఆయన అన్నారు. అలాగే 500 రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వడం,ప్రతీ నెలా200 యూనిట్ల ఉచిత విద్యుత్ ని ఇవ్వడం ఇలా అనేక పథకాలు తమ ప్రభుత్వం అమలు చేసిని అని గుర్తు చేసుకున్నారు.

ఇక ప్రభుత్వం పనితీరు మీద మెజారిటీ ప్రజలు సంతృప్తిగా ఉండడం నిజంగా ఆనందకరమని శాసనమండలి సభ్యుడు వెంకట్ బల్మూరి అన్నారు. ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ రెడ్డికే ఈ క్రెడిట్ దక్కుతుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల మేలు కలయికకు ఇది మంచి రిజల్ట్ అని అన్నారు. పల్స్ ఆఫ్ పీపుల్ ఇన్ తెలంగాణా అనే సర్వేలో 72 మంది పూర్తి సంతృప్తిగా ఉన్నారని, కేవలం 21 శాతం మంది మాత్రమే లేరని వెల్లడైంది. మరో 7 శాతం మంది మాత్రం ఏమీ చెప్పలేమని పేర్కొన్నారు.

మరో 7 శాతం మంది చాలా బాగుంది పాలన అని కితాబు ఇచ్చారు. పది శాతం మంది మంచి పాలన అన్నారు. అగ్ని న్యూస్ సర్వీస్ కి చెందిన ఆర్ సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చూస్తే ఈ సర్వే ఆగస్టు 1 నుంచి 10 మధ్యలో చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 9,664 మంది ఇందులో పాల్గొన్నారు. అలాగే ఈ సర్వేలో తెలంగాణాకు చెందిన పట్టణ గ్రామీణ ప్రజలు ఉద్యోగులు, వ్యాపారులు, శ్రామిక వరాలు విద్యార్థుల వంటి అనేక సామాజిక వర్గాలు అన్నీ పాల్గొన్నాయి. గత ఎనిమిది నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరు ప్రజల అంచనాలను మించింది అని సర్వే ఫలితాలు చెబుతున్నారు. నిజానికి మంత్రిగా కూడా పనిచేయని రేవంత్ రెడ్డి సీఎం గా రాణించగలరన్న డౌట్లు ఉన్న వారికి ఆయన పాలనతో సరైన జవాబు చెప్పారు అని అంటున్నారు.

# అంతరిక్షంలో అంతుచిక్కని బ్రహ్మపదార్థం
# : వేగం గంటకు 16 లక్షల కిలోమీటర్లు.. భూమి వైపు

మొదటి పేజి తరువాయి

ఎక్కడో పాలపుంతలకు అవతల సుదూర తీరాల్లో కొత్త గ్రహాలను కనుగొనడం, కృష్ణబిలాలు వెలుగులోకి రావడం, తొక్కచుక్కలు, గ్రప శకలాలు భూమికి చేరువగా ప్రయాణిం చడం వంటి వార్తలు ఎప్పుడూ ఉత్కం ఠతకు గురి చేసేవే.

అద్భుతం దృశ్యం..:- విశ్వాంతరాల్లో జీవజాలాన్ని కనుగొనడానికి శాస్త్రవేత్తలు సాగిస్తోన్న పరిశోధనలు సాగుతున్న కొద్దీ ఆసక్తికర విషయాలు బయటపడుతూనే ఉంటాయి. అగ్రరాజ్యం అమెరికాకు చెందిన అంతరిక్ష పరిశోధనా సంస్థ.. నాసా టెలిస్కోప్ కంటికి ఓ అద్భుత దృశ్యం చిక్కింది.

మిలియన్ మైళ్ల వేగం..:- గెలాక్సీకి అవతల చక్కర్లు కొడుతున్న ఓ అంతుచిక్కని ఖగోళ వస్తువును గుర్తించారు నాసా ఆధ్వర్యంలో పని చేసే ఓ ముగ్గురు అమెచ్యూర్ సైంటిస్టులు. దీని వేగం- గంటకు మిలియన్ మైళ్లు. ఒక వస్తువు ఇంత వేగంతో అంతరిక్షంలో తిరుగుతోండటం ఇదే తొలిసారిగా భావిస్తోన్నారు. ఇది- ఓ నక్షత్రానికి సమానమైన లేదా అంతకంటే తక్కువ ద్రవ్యరాశిని కలిగివుండటం దీని ప్రత్యేకత.

సీవైజ్ ఆబ్జెక్ట్.. :- ఈ ఆబ్జెక్ట్‌కు సీవైజ్ జే124909 అని పేరు పెట్టారు. నాసా పర్యవేక్షణలో అంతరిక్ష పరిశోధనలు సాగిస్తోన్న బ్యాక్‌యార్డ్ వరల్డ్స్: ప్లానెట్ 9 ప్రాజెక్ట్‌లో పని చేసే ముగ్గురు అమెచ్యూర్, సిటిజన్ సైంటిస్టులు మార్టిన్ కబాట్నిక్, థామస్ పీ బికెల్, డాన్ సెసెల్డెన్ దీన్ని గుర్తించారు.

వైజ్ టెలిస్కోప్.. :- హవాయ్‌లో నాసా ఏర్పాటు చేసిన విలియం మైరాన్ కెక్ అబ్జర్వేటరీ, వైడ్ ఫీల్డ్ ఇన్‌ఫ్రారెడ్ సర్వే ఎక్స్‌ప్లోరర్ టెలిస్కోప్ ఆర్బిటర్ సహాయంతో దీన్ని గుర్తించారు. పాలపుంతకు అవతల సంభవించే పరిణామాలు, కొత్త నక్షత్రాలు, గెలాక్సీలను పసిగట్టడానికి నాసా ఈ వైజ్ టెలిస్కోప్‌ను 2009 డిసెంబర్ 14వ తేదీన ప్రయోగించింది.

చివరి ప్రాజెక్ట్.. :- 2013లో దీన్ని మరింత అప్‌గ్రేడ్ చేసింది నాసా. నియోవైజ్ (నియర్ ఎర్త్ ఆబ్జెక్ట్ వైడ్- ఫీల్డ్)గా మార్చింది. ఇప్పటికే అనేక గ్రహశకలాలు, తోకచుక్కలను పసిగట్టింది. వాటి సమాచారాన్ని గ్రౌండ్ స్టేషన్‌కు పంపించింది. ఇప్పుడు తాజాగా సీవైజ్ జే124909ను గుర్తించిందీ టెలిస్కోప్. ఆగస్టు 8వ తేదీన ఈ టెలిస్కోప్ సేవలు నిలిచిపోవడానికి ముందు దీన్ని ఐడెంటిఫై చేసింది.

కోర్ హైడ్రోజన్

సీవైజ్ జే124909 ఆబ్జెక్ట్.. గంటకు మిలియన్ మైళ్ల వేగంతో పాలపుంత చుట్టూ చక్కర్లు కొడుతున్నట్లు మార్టిన్ కబాట్నిక్ చెప్పారు. దాని కోర్‌లో హైడ్రోజన్‌ను పుష్కలంగా ఉందని, వాయువులతో నిండివున్న గెలాక్సీ లేదా నక్షత్రాల మధ్య ఎక్కడో తిరుగుతోందని వివరించారు.

4,000కు పైగా.. :- ఇప్పటివరకు బ్యాక్‌యార్డ్ వరల్డ్స్: ప్లానెట్ 9 ద్వారా నాలుగు వేలకు పైగా ఖగోళ వస్తువులను గుర్తించామని, అవన్నీ కూడా పాలపుంత మధ్యే తిరుగుతుంటాయని మార్టిన్ వివరించారు. సీవైజ్ వస్తువు మాత్రం గెలాక్సీ అవతల మిలియన్ మైళ్ల వేగంతో తిరుగుతోండటం ఆశ్చర్యానికి గురి చేస్తోందని పేర్కొన్నారు.

ఎందుకంత వేగం..

:- ఈ వస్తువు ఎందుకు అంత వేగంతో ఎందుకు కదులుతోందనే విషయంపై అధ్యయనం చేస్తోన్నామని మార్టిన్ తెలిపారు. ఒక నక్షత్రం.. బ్లాక్ హోల్ బైనరీని ఎదుర్కొన్నప్పుడు, గ్లోబులర్ క్లస్టర్ నుంచి బయటకు వెళ్లే సమయంలోనే మాత్రమే అంత వేగం సాధ్యపడుతుందని శాన్ డియాగో యూనివర్శిటీ ఖగోళ- భౌతిక విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ కైల్ క్రీమెర్ చెప్పారు.

# రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేసిన అభిషేక్ మను సింఘ్వి

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి సహా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సింఘ్వీ మాట్లాడుతూ.. కొత్త రాష్ట్రమైన తెలంగాణ ప్రగతికి తనవంతు తోడ్పడతానని తెలిపారు. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి గ్రెస్ అకాంభ్యర్థిగా అభిషేక్ మను సింఘ్వీని గెలిపించడం వల్ల రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. సింఘ్వీ తెలంగాణ నుంచి ఎంపీగా ఎన్నికవడం వల్ల రాష్ట్రానికి సంబంధించిన అనేక అంశాలపై రాజ్యసభలో పోరాడతారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అభిషేక్ సింఘ్వీది స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబం అని.. సింఘ్వీ వల్ల మన రాష్ట్రానికి అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని మంత్రి ఉత్తమ్ అన్నారు. అభిషేక్ సింఘ్వీ ఎన్నిక ఏకగ్రీవం కావాలని కోరుకుంటున్నానని చెప్పారు.

# ఎల్లప్పుడూ మీకు తోడుగా ఉంటా: జగన్

మొదటి పేజి తరువాయి

సోదరులకు అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టి తమ అనురాగాన్ని చాటుకుంటున్నారు. జీవితాంతం రక్షగా ఉంటామని వారికి అన్నాతమ్ముళ్లు భరోసా ఇస్తున్నారు. మరోవైపు వైసీపీ అధినేత జగన్ రక్షాబంధన్ సందర్భంగా ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. 'నా అక్కచెల్లెమ్మలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మీరు మరింత ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ ప్రయాణంలో ఎల్లప్పుడూ మీకు నేను తోడుగా ఉంటాను. కుటుంబాలకు మంచి భవిష్యత్తును అందించడంలో అక్కచెల్లెమ్మల పాత్ర కీలకమని నేను బలంగా నమ్ముతాను' అని జగన్ ట్వీట్ చేశారు.

# హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే
# బాలినేని పిటిషన్.. విచారణ వాయిదా

మొదటి పేజి తరువాయి

బాలినేని విజ్ఞప్తితో ఈవీఎంలను ఎన్నికల సంఘం అధికారులు రీ చెక్ చేస్తున్నారు. అయితే రీ చెక్‌పై బాలినేని శ్రీనివాసులు రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. మళ్లీ హైకోర్టును ఆశ్రయించారు. వీవీప్యాట్లలోని ఓట్లతో సరిపోల్చాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై ధర్మాసనం విచారణ చేపట్టింది. ఎన్నికల సంఘం వివరణ తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు విచారణ వాయిదా వేసింది. కాగా ఒంగోలు వైసీపీ మాజీ ఎమ్మెల్యే అనుమానాలను ఎన్నికల సంఘం నివృత్తి చేస్తోంది. గత ఎన్నికల్లో ఒంగోలు నియోజకవర్గంలో 12 పోలింగ్ కేంద్రాల్లో జరిగిన పోలింగ్ సరళిపై తనకు అనుమానాల ఉన్నాయంటూ మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరావు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఈవీఎంల రీవెరిఫికేషన్ కోసం ఆయన రూ.5 లక్షల 44వేలు చెల్లించారు. ఈ క్రమంలో సోమవారం భాగ్యనగర్‌లోని ఈవీఎం కేంద్రం వద్ద రీవెరిఫికేషన్ కొనసాగుతోంది. మే 13 నాటి ఎన్నికల్లో వినియోగించిన 6, 26, 42, 59, 75, 76, 123, 184, 192, 199, 245, 256 పోలింగ్ కేంద్రాల్లో నేడు మాక్ పోలింగ్..రీ చెకింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే బాలినేని శ్రీనివాసులు రెడ్డి మళ్లీ కోర్టును ఆశ్రయించారు.

# రుణమాఫీ కాలేదన్న రైతులను అరెస్ట్ చేస్తారా?

మొదటి పేజి తరువాయి

అప్రజా స్వామిక విధానాలను అనుసరించడం సిగ్గుచేటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రుణమాఫీ కాలేదని అదిలాబాద్ జిల్లా తలమడుగులో నిరసన తెలియచేస్తున్న రైతులను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. పోలీస్ యాక్ట్ పేరు చెప్పి జిల్లాలో నిరసనలు, ఆందోళనలు చేయొద్దని పోలీసులు హుకుం జారీ చేయడం హక్కులను కాలరాయడమే అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలియచేస్తున్న రైతులను ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని తమ పార్టీ ఖండిస్తోందనన్నారు. రైతులు రుణమాఫీ కాకపోవడంతో కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయం, బ్యాంకుల చుట్టూ తిరిగి విసిగివేసారి పోతున్నారని విమర్శించారు. ఏం చేయాలో తెలియని పరిస్థితుల్లోనే చివరకు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోందన్నారు. ప్రభుత్వం రైతుల రుణమాఫీ సమస్యకు పరిష్కారం చూపకుండా, పోలీసులను పురమాయించి గొంతెత్తిన వారిని బెదిరించడం, అణగదొక్కే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఒకవైపు రైతు బంధు రాక, మరోవైపు రుణమాఫీ కాక అన్నదాత ఆవేదనలో ఉన్నాడని వ్యాఖ్యానించారు. వ్యవసాయ పనులు చేసుకోవాలా? లేక రుణమాఫీ కోసం ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేయాలా? అంటూ రైతాంగం కన్నీరు పెట్టుకుంటోందన్నారు. ఏకకాలంలో ఆగస్ట్ 15లోపు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆచరణలో మాత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యారని విమర్శించారు. నమ్మి ఓటేసినందుకు రైతన్నను నట్టేట ముంచారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. "ఎద్దు ఏడ్చిన ఎవుసం... రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడ్డట్లు చరిత్రలో లేద"న్న విషయాన్ని కాంగ్రెస్ పాలకులు మరిచిపోయినట్లున్నారన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతులందరికీ రుణమాఫీ చేయాలని, ఆందోళనలో ఉన్న రైతాంగానికి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని మరోసారి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆదిలాబాద్ సహా ఇతర జిల్లాల్లో రైతన్నలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఈ అరెస్టులను నిరసిస్తూ రైతాంగానికి మద్దతుగా బీఆర్ఎస్ కార్యాచరణను ప్రకటిస్తుందని హెచ్చరించారు.

## వర్షపు నీరు రోడ్డు పైకి రాకుండా పైపులు వేసి క్లియర్ చేయటాన్ని మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు





మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ ఆదేశాలతో వెల్లుల్ల రోడ్లో గల పెట్రోల్ పంప్ ముందర డ్రెయిన్ వర్క్ కంప్లీట్ కానందున వర్షం పడి డ్రెయిన్ నిండి వర్షం నీరు రోడ్డుపై వచ్చుచున్నందున ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కలుగుచున్నదని గ్రహించి ప్రస్తుతం ప్రత్యామ్నాయంగా వర్షపు నీరు రోడ్డు పైకి రాకుండా పైపులు వేసి క్లియర్ చేయటాన్ని మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో ముజీబ్ విష్ణు నిజాం అశోక్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు

## బయ్యారం పోలీస్ స్టేషన్లో రక్షాబంధన్



బయ్యారం (గౌతమ్ న్యూస్): సోదర భావానికి ప్రతీక అయిన రక్షా బంధన్ (రాఖీ పండుగ) పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లోని మహిళా పోలీసులు గార్ల, బయ్యారం పరిధి సిఐ భూక్యా రవి కుమార్ కు,సిబ్బందికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ రాఖీ పండగను సౌభ్రాతృత్వం వెల్లివిరిసేలా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తమ సోదరీమణులకు ఏ ఆపద రాకుండా ఎల్లవేళలా అండగా నిలబడతామని సోదరులు భరోసాను అందించడం ఈ పండుగ విశిష్టత అని సిఐ గుర్తు చేశారు.

## రాఖీ వేడుకల్లో మత సామరస్యత





మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): రాఖీ పౌర్ణమి పండుగ పురస్కరించుకొని రక్త బంధానికి ప్రతికగా మతాలకు అతీతంగా మున్సిపల్ ఉద్యోగులైన ముస్లిం సోదరులకు చెల్లెమ్మ సునంద రాఖీ కట్టారు ఈ కార్యక్రమంలో ముజీబ్ నిజాం ధర్మేందర్ ఆకుల నరసయ్య గోనెల రమేష్ పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి టాప్ ప్రియారిటి ఇవ్వండి

**జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.... ప్రజావాణిలో ఫిర్యాదుల స్వీకరణ.**






ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: అధికారులు ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. తొ కలసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి, ప్రజాదర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. వారం వారం వస్తున్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ కార్యాలయాలకు సంబంధించిన 05 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లాలో ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం అంశంపై శాఖలు, మండలాల వారీగా కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, వాటికి గల కారణాలు, పరిష్కరించేందుకు సిద్ధం చేసుకున్న ప్రణాళిక వివరాలను కలెక్టర్ తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య,డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, ఇతర అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ప్రధాన రహదారిపై రోడ్లపై గుంతలు పూడ్చివేత



**ఏటూరు నాగారం.ఎస్సై తాజుద్దీన్.**

ఏటూరు నాగారం (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: మండలంలోని చిన్నబోయినపల్లి 163వ జాతీయ ప్రధాన రహదారి పై ప్రమాదకరంగా మారిన గుంతలను సోమవారం ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ స్వయంగా గుంతలు పూడ్చి వేయడం జరిగింది. ఎస్సై స్వయంగా గుంతలు పూడ్చివేస్తుండడంతో ప్రధాన రహదారి మార్గం గుండా ప్రయాణించే వాహనదారులు పోలీసుల సేవలను కొనియాడుతూ శభాష్ పోలీస్ అంటూ అభినందించారు. ఈ మార్గం లో ప్రధాన రహదారిపై గతంలో గుంత లు ఏర్పడడంతో రాత్రిపూట ప్రయాణించే వాహనాలు ప్రమాదకరంగా మారిన గుంతలను గమనించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరిగిన సంఘటనలు నేలకొన్నాయి ఉన్నాయి. వాహన దారులు అతి వేగంగా మద్యం



సేవించి వాహనాలు నడపకూడదని. రోడ్లపై ప్రమాదకరంగా ఏర్పడిన గుంతలను గమనించి నిదానంగా వెళ్లాలని . వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# గాంధీజీ కళలు కన్న! గ్రామ స్వరాజ్యం అంటే ఇదేనా

**గ్రామ గ్రామన వందల సంఖ్యలో బెల్ట్ షాపుల నిర్వహణ..**
**పల్లెల్లో కొనసాగుతున్న అక్రమ మద్యం అమ్మకాలు.**
**మద్యం మాఫియా దాహానికి పేద,మధ్యతరగతి కుటుంబాలు బలి.**
**కిరాణా షాపుల్లో,కూరగాయల దుకాణాల్లో యదేచ్చగా బెల్ట్ షాప్ ల నిర్వహణ.**



బయ్యారం(గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం బెల్టు షాపులను రద్దు చేయాలని ఓ పక్క కసరత్తు ప్రారంభించింది.మండలం లో 29 గ్రామ పంచాయతీ లలో 64 నుండి 90 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో వందల సంఖ్యలో బడ్డీ కొట్లు,చిల్లర సామాను షాపుల్లో కూరగాయల షాపుల్లో ప్రభుత్వ కార్యాలయల,గుడి బడి, ప్రధాన రహదారుల వెంట, పరిసర ప్రాంతాలలో ఎటువంటి అనుమతి లేకుండా వైన్ షాప్ నిర్వాహకుల సిండికేట్ వ్యాపారం యాదేచ్ఛగా బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తు సీసా కు 20 నుండి 60 రూపాయల వరకు మద్యం వినియోగ దారులకు జేబులకు చిల్లు పెడుతూ యాదేచ్ఛగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. దీంతో గ్రామాలలో నేర వృత్తి పెరిగి కుటుంబాలు ఛిద్రం అయిపోతున్నాయి. ఇంత జరుగుతున్న సిండికేట్ వైన్ షాపులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో గ్రామాలలో మహిళలు జాగృత పరిచే నాయకులు లేక మహిళలు కొట్టుమిట్టడుతున్నారు. ఇప్పటికైనా మహిళలు, మహిళా సంఘాలు జాగృత పడి సిండికేట్ మద్యం షాపులనుండి బెల్ట్ షాపులకు మధ్యాన్ని అడ్డగించి గ్రామాలను బెల్ట్ షాపు రహిత గ్రామాలుగా అయినప్పుడే గాంధీ జీ కళలు కన్నా గ్రామ స్వరాజ్యం నిలబడుతుందని పలువురు చర్చించుకుంటున్నారు.



## అన్నా చెల్లెలు అనుబంధం, అనురాగాలను తెలిపే ప్రత్యేక పండగ రక్షాబంధన్

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**అందరికీ రక్షా భందన్ శుభాకాంక్షలు.**
**ఎకో ఫ్రెండ్లీ రాఖీలను ఉపయోగించాలి.**




ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలసదనం బాలలతో ఏర్పాటుచేసిన ప్రత్యేక రక్షాబంధన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.పాల్గొన్నారు.



సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలలు కలెక్టర్ గారికి ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం అనే శీర్షికతో ఉన్నటువంటి రాఖీలను కట్టడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశమంతటా అన్నా చెల్లెలు అందరూ అత్యంత ప్రేమ ఆప్యాయతలతో జరుపుకునేటటువంటి గొప్ప పండగ రక్షాబంధన్ అని ఈ రక్షాబంధన్ సందర్భంగా బాలలందరూ బంగారు భవిష్యత్తును కలిగి ఉండాలని, చక్కగా చదువుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఆశీర్వదించడం జరిగింది. ప్రభుత్వం బాలల కొరకు అనేక రకాలైనటువంటి రెసిడెన్షియల్ ఇతర హాస్టల్ లను ఏర్పాటు చేయడం జరిగిందని బాలల చదువుకు అత్యున్నత ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందని, దీనిని బాలలందరూ సద్వినియోగం చేసుకొని మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని తెలిపారు. ఎకో ఫ్రెండ్లీ రాఖీలను ఉపయోగించడం ద్వారా పర్యావరణానికి ఉపయోగపడుతుంది. ఇది కొంతవరకు ప్లాస్టిక్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. మనం రోజూ వాడే ప్లాస్టిక్‌తో చాలా హానికరమైన ప్రభావాలు వున్నాయి. ఇవి నీటి వనరులలో వ్యర్థాలుగా వెళ్లి, జంతువులు తినీడం, జంతువుల మరణాన్ని కలిగిస్తాయి. జల జీవులకు సమస్యాత్మకం మారాయి. స్వచ్ఛమైన గాలితో ఇక్కడ అటవీ ప్రాంతంలో ఉండటం శుభపరిణామం, ప్రకృతిని కూడా రక్షించడానికి ప్రతి ఒక్కరూ సహజ ఉత్పత్తులను ఉపయోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని జేఎం స్వర్ణలత లేనిన, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్, బాలసదనం సూపరిండెంట్ సుమతి మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు బాలసదనం బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

# కలకత్తా వైద్యురాలి పై జరిగిన ఘటన అమానవీయం

**ప్రాణదాతలకు రక్షణ కల్పించడంలో పాలకులు విఫలం.**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**




భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కలకత్తా ఆర్జి కార్ మెడికల్ కళాశాలలో శిక్షణలో ఉన్న వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్యచేసిన నిందితులని కఠినంగా శిక్షించాలని, నిందితులకు విధించే శిక్ష మహిళల్లో దేశ న్యాయ చట్టాలపట్ల, పాలకులపట్ల నమ్మకాన్ని కలిగించే విదంగా ఉండాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కలకత్తా ఘటనను నిరసిస్తూ నిందితులను సిపిఐ రాష్ట్ర వ్యాపిత నిరసన కార్యక్రమాల్లో సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ భవన్ నుంచి ర్యాలీ నిర్వహించి బస్టాండు సెంటరులో మానవహారం చేపట్టి నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ విధినిర్వహణలో ఉన్న వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య సభ్యసమాజం తలదించుకునేలా ఉందని, ఇది అమానవీయ సంఘటన అని అన్నారు. దేశంలో ఇలాంటి ఘటనలో తరచు చోటుచేసుకుంటున్నప్పటికీ పాలకుల్లో చలనం రావడం లేదని, మహిళా రక్షణ చట్టాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమారుతున్నారని విమరిసించారు. ప్రాణదాతలైన వైద్యులు, వైద్య సిబ్బందిపై దాడులు, హత్యా, హత్యాచారం ఘటనలో చోటుచేసుకోవడం బాధాకరమని, వీరి రక్షణ కోసం సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్టు (సిపిఏ) అమలు చేయాలనీ, నిందితులను కఠినంగా శిక్షించాలని, ఘటన జరిగిన ఆర్ జి కార్ కళాశాల భాద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకన్న, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఎస్ కె ఫహీమ్, కె రత్నకుమారి, పొలమూరి శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్ కౌన్సిలర్లు ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, నూనావత్ గోవిందు, జహీర్, గౌనె మని, నేరెళ్ల రమేష్, ఖయూమ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ పై అన్ని మండలాల్లో ప్రజావాణి



**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా 12-12-2018 నుండి ఆగస్టు 15 2024 వరకు రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న వారిలో రుణమాఫీ కానీ వారు దరఖాస్తు చేసుకోవాలని, జిల్లాలోని 23 మండలాల్లో వ్యవసాయ అధికారులు (%జూ.వా%)మంగళవారం (20-08-2024) నుండి 30-08- 2024 వరకు రైతు రుణమాఫీ పై ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు రైతు రుణమాఫీ కానీ రైతులందరూ తమ తమ మండలాల్లోని వ్యవసాయ అధికారులను (%జూ.వా%) కలిసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలి అని తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చెల్లిస్తుందని. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. ప్రభుత్వం రైతులకు కల్పించిన ఈ సదావకాశాన్ని అర్హులైన రైతులందరూ సద్వినియోగపరుచుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఏదేని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ కానీ రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ దరఖాస్తులను వ్యవసాయ శాఖ సంబంధిత పోర్టల్ లో ఆన్లైన్ చేస్తామని తెలిపారు. జిల్లాలోని 23 మండలాల వ్యవసాయ అధికారుల పేర్లు మరియు ఫోన్ నెంబర్లు కింద పొందుపరచడం జరిగింది.

## నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్న



**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): ఈ నెల 20న అనగా నేడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేడు మంగళవారం పర్యటించనున్నారు. ఉదయం 11.30 గంటలకు ములకలపల్లి మండలం మంగపేట గ్రామంలో పబ్లిక్ హెల్త్ సెంటర్ ను, అశ్వారావుపేట మండలం నారాయణపురం, వినాయకపురం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనాలను ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం మూడు గంటలకు అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధిపై జిల్లా, నియోజకవర్గ, మండలస్థాయి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నారు.

## రాఖీ కట్టిన అక్క,చెల్లెళ్లకు మొక్కలను బహుమతిగా ఇచ్చిన రామ్ శ్రీ వర్ధన్

**అభినందించిన ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్.**



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): పాల్వంచ : పచ్చని రాఖీ పౌర్ణమి పండుగ శుభాకాంక్షలు,తనకు రాఖీ కట్టిన అక్కా - చెల్లెళ్ల కు ప్రకృతి హరిత దీక్షలో భాగంగా మొక్కలను బహుమతిగా అధించిన చిన్నారి చిరంజీవి గూడూరు రామ్ శ్రీ వర్ధన్ (వయస్సు 3 సం బీలు) ను అభినందించిన మొక్కల రాజశేఖర్ రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ కట్టిన తన అక్కా చెల్లెళ్ల కి మొక్కలను కూడా బహుమతిగా అందించే కార్యక్రమమునకు 2019 వ సంవత్సరము నుండి రాఖీ పౌర్ణమి కి ప్రారంభించారు ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపక అధ్యక్షులు కొట్టూరు. నుర్వి రాజశేఖర్, ఈరోజు రాఖీ పౌర్ణమి సందర్భంగా తన మేనల్లుడికి చిరంజీవి గూడూరు రామ్ శ్రీ వర్ధన్ కి రాఖీలు కట్టిన అక్కా చెల్లెళ్ల కి మొక్కలను బహుమతిగా అందించే కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా పాల్వంచలో జరిపించారు, అదేవిధంగా తనకి రాఖీ కట్టిన చెల్లెలకి కూడా మొక్కలని బహుమతిగా అందించారు అదేవిధంగా, మొక్కల రాజశేఖర్ భార్య కల్పన తన తమ్ముళ్ళకి రాఖీ కట్టి మొక్కలను బహుమతిగా అందించారు, చిన్నపిల్లలకి బాల్య దశ నుంచి ప్రకృతిపై అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరు కూడా అన్ని పండగలకి అన్ని మతాలవారు అన్ని పండగలకి మొక్కలు నాటాలని వీరు ఈ సందర్భంగా అందరినీ కోరినారు.

## డాక్టర్ పై అత్యాచారం చేసి హత్య చేసిన వాడిని వెంటనే శిక్షించాలి



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలం. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయం నందు నల్ల బ్యాడ్జీలతో మౌన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు గుగులోత్ రామ్ చందర్ పాల్గొని మాట్లాడుతూ కలకత్తాలో జరిగిన సంఘటనను ఖండిస్తూ అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం జరిగింది. జూనియర్ డాక్టర్ పై అత్యాచారం చేసి కిరాతముగా హత్య చేయడాన్ని భాగస్వాములను దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బానోత్ వీరన్న, ఇస్లావత్ రవీందర్, తేజావత్ శ్యాం, కే సతీష్ యువరాజు, జి సోనీ,జె బిచ్చలి, జి అవంతిక, జె అక్షిత ప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభం

### సామాజిక సేవలో స్వచ్ఛంద సంస్థలు ముందుండాలి

### ముఖ్యఅతిథిగా డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్‌లి



మంగపేట (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: సామాజిక సేవలో స్వచ్ఛంద సంస్థలు ముందుండి యువత, మహిళలకు స్వయం ఉపాధి పొందేలా కృషి చేయాలని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని భారాస నాయకులు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ఏర్పాటు జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువత,మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వారిని స్వశక్తితో ఎదిగేలా శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి పొందేలా చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై స్పందించి, పరిష్కరించాలన్నారు. ట్రస్ట్ ద్వారా సమాజ సేవా కార్యక్రమాలు చేపట్టి కుల, మతాలు,పార్టీలకతీతంగా ప్రజలకు సేవలందించాలని కోరారు.రాబోయే కాలంలో చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అంతకుముందు ఆర్టీసీ బస్టాండ్ వద్ద డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వికలాంగుడైన బాలుకు ట్రై మోటార్ సైకిల్ ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో భారాస రాష్ట్ర నాయకులు ఏనుగు రాకేష్ రెడ్డి, సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్, ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్, సేవలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గట్టమ్మ ఆలయ సందర్శన డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని గట్టమ్మ ఆలయం వద్ద అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భారాస నాయకులు, ఆదివాసీ నాయకపోడ్ పూజారులు వారి సంస్కృతి, సంప్రదాయాలతో ఘన స్వాగతం పలికారు.

# అనుబంధాల పండుగ రాఖి

### సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా.

### సిపిఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భారతీయ సంస్కృతిలో రాఖీ పండుగకు విశిష్టమైన స్థానం ఉందని, అనుబందాల పండుగగా రాఖీ పండుగను జరుపుకోవడం మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పేర్కొన్నారు. భారత జాతీయ మహిళా సమాఖ్య, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్, మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం శేషగిరిభవన్లో రాఖీ పండుగను ఘనంగా నిర్వహించారు. సాబీర్ పాషాతోపాటు పార్టీ నాయకులకు మహిళా నాయకురాళ్లు రాఖీలు కట్టి, స్వీట్లు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ శ్రావణమాసంలో వచ్చే విశిష్టమైన పండుగ రాఖీ పండుగని అన్నారు. ఈ పండుగకోసం తోబుట్టువులంతా ఏడాదంతా ఎదురుచూస్తుంటారని, వీది నిర్వహణలో ఎంత దూరం ఉన్నప్పటికి కుటుంబ సభ్యులందరిని ఒక్కటి చేసి కుటుంబ బాంధ్యవ్యాంన్ని, బందుత్వాన్ని గుర్తు చేస్తుందన్నారు. తనకు రాఖీ కట్టిన మహిళా సమాఖ్య నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు కె రత్నకుమారి, గొనె మని, విజయలక్ష్మి, కంచర్ల జమలయ్య, ఎస్ కె ఫహీమ్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, గడ్డం ప్రభాకర్, కాటూరి రాము, గుగ్లోత్ నగేష్, సింగిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్ ఘటనకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



నల్లబెల్లి(గౌతమ్ న్యూస్): మండల కేంద్రంలో హిందూ ధార్మిక సేన ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు ముందుగా బస్టాండ్ కూడలి నుండి కొవ్వొత్తుల ర్యాలీ ప్రారంభించి పట్టణంలోని పురవీధులలో నిరసన ర్యాలీ నిర్వహించారు ఇటీవల పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో జూనియర్ మహిళ డాక్టర్ పై కిరాతకంగా అత్యాచారం జరిపి ఆపై హత్య చేసిన నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆ అభాగ్యురాలు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఇటు పశ్చిమబెంగాల్లో మహిళలపై అత్యాచారం మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్ లో హిందువులపై హింసకాండ హిందూ మహిళలపై అత్యాచారం ఆపై హత్యలు చేసి అఘూత్యాలకు పాల్పడడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు బంగ్లాదేశ్ ప్రభుత్వం వెంటనే హిందువులపై దాడి చేసి హత్యలకు కారకు రాలైన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు పశ్చిమబెంగాల్ లో మహిళ వైద్యురాలి పై అత్యాచారం చేసి ఆపై హత్య చేసిన వ్యక్తులను బహిర్గతింగా ఉరితీయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో దశల వారీగా హిందూ ధార్మిక సేన ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మార్త మార్కండేయ, బచ్చు కిరణ్ ,సట్ల శ్రీనివాస్, తడక అశోక్ ,గోనెల నరహరి ,నాగవల్లి శ్రీనివాస్ , వైనాలావీరస్వామి, బొద్దు రెడ్డి ప్రతాపరెడ్డి ,రేవూరి నరసింహారెడ్డి ,పురం సతీష్, మురికి మనోహర్ ,రామ్ని వెంకటేష్ ,తడుక వినయ్, సుధ గాని ప్రమోద్ ,సట్ల చందు, కామ గాని దిలీప్, హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నాచెల్లెళ్ల అనుబంధనికి ప్రతీక రక్షాబంధన్!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ప్రతి ఆడబిడ్డ ఎక్కడ ఉన్నా కానీ రాఖి పండగకి తమ తమ పుట్టింటికి తప్పకుండా చేరుకొని అన్నదమ్ములకు రాఖీలు కట్టి మీకు మేము అండగా తోడుగా ఎప్పుడు ఉంటామని ధైర్యాన్ని, భరోసాని ఇస్తారని మేడ్చల్ జిల్లా గుడ్ల పోచంపల్లి మున్సిపాలిటీ లోని 5 వార్డు ఎమ్మార్పీఎస్ యువ నాయకుడు కుండ భానుచందర్ అన్నారు, ఆడపడుచులందరూ అత్తగారి ఇంటి నుండి పుట్టినిల్లు చేరడంతో వారింట్లో సంతోషాలతో ఇల్లు అంతా కళకల్లాడుతుందని, అలాగే చిన్న పెద్ద తేడలేకుండా అందరు కలిసి సాంప్రదాయబద్ధంగా రాఖీ పండుగను నిర్వహించుకుంటారని కుండ భానుచందర్ తెలిపారు, అన్నతమ్ములకు, అక్కచెల్లెళ్లు రాఖీలు కడితే, అన్న తమ్ములు వారికి చీరలు, డబ్బులు ఇచ్చి వారి కాళ్లకు నమస్కరించి అక్కచెల్లెళ్ల ఆశీర్వాదములు తీసుకొంటారని కుండ భానుచందర్ తెలిపారు.

# రాష్ట్రంలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందకపోవడం బాధాకరం

### తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్




నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల టైం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అందరి రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వం మూడు విడుదల రుణమాఫీ విడుదల చేయడం జరిగింది అర్హులైన రైతులందరికీ రుణమాఫీ రాలేదు రాష్ట్ర ప్రభుత్వం 2018 నుండి 2023 డిసెంబర్ 9 తారీకు లోపు ఉన్న రైతులందరికీ రెండు లక్షల లోపు రుణమాఫీ అందిస్తామని అరులైన రైతులందరికీ అందిస్తామని ప్రభుత్వం రుణమాఫీ విడుదల చేయడం జరిగింది 2018 డిసెంబర్ నుండి 2023 డిసెంబర్ 9 తారీకు వరకు బ్యాంకులో రెన్యువల్ చేసిన రైతులందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. మొదటి విడత జులై 18 2024 నాడు లక్ష లోపు ఉన్న రైతులకు ప్రభుత్వం రుణమాఫీ విడుదల చేయడం జరిగింది. దీంట్లో చాలామంది రైతులకు అర్హులైన రైతులకు రుణమాఫీ వర్తించలేదు వ్యవసాయ అధికారులు తమ ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ జిరాక్స్ బ్యాంకు ఖాతా జిరాక్స్ రైతుల దగ్గర నుండి సేకరించారు అయినా రెండో విడతలో జూలై 30 తారీఖున ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది లక్షణాల ఉన్న రైతులందరికీ రుణమాఫీ వస్తుందని ప్రభుత్వం చెప్పడం జరిగింది అప్పుడు కూడా మొదటి విడత రాణి రైతులు మరియు రెండో విడతలో రాణి రైతులకు మరి కొంతమంది రైతులకు రుణమాఫీ అందలేదు అరులైన రైతులందరూ ఓసారి అధికారికి తమ పట్టా బుక్కు జిరాక్స్ ఆధార్ కార్డు జిరాక్స్ బ్యాంకు అకౌంట్ జిరాక్స్ వ్యవసాయ అధికారులకు అందించారు అయినప్పటికీ మూడో విడతలో ఫస్ట్ విడుదల రాణి రైతులు రెండో విడతలు రాని రైతులు మూడో విడుదల అందరికీ రెండు లక్షల వరకు రుణమాఫీ అంతదని ఎంతో ఆశతోని అధికార నమ్మకం పైన వస్తదని ఎదురుచూశారు మూడు విడుదల ఆగస్టు 15వ తారీకు మూడో విడత ప్రభుత్వం 2 లక్షల లోపు ఉన్న రైతులందరికీ విడుదల చేయడం జరిగింది జరిగినప్పటికీ రైతులకు రుణమాఫీ రాకపోవడం అరులైన రైతులందరూ చాలా బాధతో దిగులు పడుతున్నారు కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆ శాఖ అధికారులకు ఆదేశాలిచ్చి అరులైన రైతులు రుణమాఫీ ఎందుకు రాలేదు గ్రామాల్లో బ్యాంకు వాళ్ళు గాని ఒసేయ్ అధికారులు కానీ ఆ గ్రామాల్లో సభలు నిర్వహించి రైతు పొరపాట అధికారి పొరపాటున సరిదిద్ది ఈనెల ఆగస్టు చివరి వరకు సెప్టెంబర్ ఫస్ట్ తారీకు వరకు అరులైన రైతులందరికీ రుణమాఫీ అందించాలని ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చి జిల్లా కలెక్టర్ జిల్లాల్లో బ్యాంకు అధికారులకు వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలిచ్చి ప్రభుత్వం పెట్టిన ఇరుణమాఫీ రెండు లక్షల లోపు ఉన్న రైతులందరూ అర్హులైన రైతులందరికీ రుణమాఫీ అందేలా చర్యలు తీసుకో గలరు దీనికి రాష్ట్ర ప్రభుత్వం గౌరవనీయులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు వ్యవసాయ శాఖ గౌరవనీయులైన తుమ్మల నాగేశ్వరరావు గారు వెంటనే రాష్ట్రంలో జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చి అరులైన రైతులందరికీ ఆ శాఖల అధికారులతో గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసి ఇవన్న పొరపాటున సరిచేసి ఆగస్టు నెలకి వరకు అరులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ అందించగలరని తెలంగాణ రైతు రక్షణ సమితి గౌరవ అధ్యక్షులు అక్క మొల్ల మిస్సయ్య యాదవ్ రాష్ట్ర రైతుల తరపున జిల్లా రైతుల తరపున సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నాము జై జవాన్ జై కిసాన్ జై జై కిసాన్

# విద్యార్థులకు దంత రక్షణ పై వైద్యులు వర్షిని అవగాహన కల్పించారు



శంషాబాద్ (గౌతమ్ న్యూస్): ఆదివారం శంషాబాద్ ఓ ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దంత రక్షణపై డాక్టర్ ఫ్రాన్సిస్ దంత స్త్రీ వైద్యశాల అవగాహన కల్పించడం జరిగిందని వైద్యులు వర్షిణి సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. టూత్ కేవిటీ అంటే ఏమిటి?.. కావిటీస్ అనేది మన దంతాల గట్టి ఉపరితలంపై శాశ్వతంగా దెబ్బతిన్న ప్రాంతాలు, ఇవి చిన్న రంధ్రాలు లేదా ఓపెనింగ్లుగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రతి వ్యక్తి నోటిలో బ్యాక్టీరియా ఉంటుంది. చక్కెర ఉన్న ఆహారాన్ని తాగడం లేదా తీసుకున్న తర్వాత, నోటిలోని బ్యాక్టీరియా చక్కెరను యాసిడ్గా మారుస్తుంది. చక్కెరతో కూడిన ఏదైనా తాగిన తర్వాత లేదా తిన్న వెంటనే మీ దంతాలపై ఫలకం ఏర్పడటం ప్రారంభమవుతుందని అన్నారు. అందుకే క్రమం తప్పకుండా పళ్ళు తోముకోవడం చాలా ముఖ్యం దంతాల మీద ఫలకం అంటుకుంటుందన్నారు. ఫలకంలోని యాసిడ్ మీ పంటి ఎనామెలు నెమ్మదిగా చెరిపేస్తుందనితెలిపారు. ఎనామెల్, దంతాల మీ గట్టి, రక్షణ పూత,మీ దంతాలను కుళ్ళిపోకుండా కాపాడుతుందని సూచించారు. దంతాల ఎనామెల్



బలహీనపడటం వలన, కుహరం ఏర్పడటం, కుళ్ళిపోయే ప్రమాదం పెరుగుతుందని అన్నారు. పంచదార పానీయాలు తాగడం, చాక్లెట్లు ఎక్కువగా తినడం, నోరు బాక్టీరియా, దంతాలను బాగా బ్రష్ చేయకపోవడం వంటి అనేక కారణాల వల్ల కావిటీస్ ఏర్పడతాయని తెలిపారు. చికిత్స చేయకుండా వదిలేస్తే, క్షీణించిన దంతాలు అనేక సమస్యలను కలిగిస్తాయని అన్నారు. ఇది దంతాల నష్టం, తీవ్రమైన ఇన్ఫెక్షన్ లేదా పంటి నొప్పికి దారితీస్తుందని ఆమెసూచించారు. కావిటీస్, దంత క్షయం అభివృద్ధిని నివారించడానికి మీరు రోజుకు రెండుసార్లు మీ దంతాలను సరిగ్గా బ్రష్ చేయాలని తెలిపారు. తనిఖీ, శుభ్రపరచడానికి దంత క్లినిక్ని క్రమం తప్పకుండా సందర్శించాలని సూచించారు. టూత్ కావిటీస్ లక్షణాలు కుహరం తీవ్రత స్థానాన్ని బట్టి, లక్షణాలు, సంకేతాలు మారుతూ ఉంటాయని అన్నారు. ప్రారంభ దశలో మీరు ఏలక్షణాలను గమనించలేరు. కానీ కావిటీస్ పెద్దవి కావడంతో మీరు కొన్ని లక్షణాలను గమనించడం ప్రారంభించవచ్చు అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫ్రాన్సిస్ ఆస్పత్రి వైద్యులు నరేష్, ఇతర సిబ్బంది జంగిర్ ప్రత్యూష శ్రావణి తదితరులు పాల్గొన్నారు

# సోదరీ సోదర బంధానికి ప్రతీక.. రక్షాబంధన్...



కురవి (గౌతమ్ న్యూస్): సోదరీ సోదర అనురాగ బంధాన్ని మరింత పటిష్టం చేసే వేడుక రక్షాబంధన్ (రాఖీ). ఈ పండుగను సోమవారం మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రం లో బాలపాల లింగ్యతండా లో ఘనంగా నిర్వహించుకుంటున్నారు. రక్షా బంధన్ అనేది ఉత్తరాది సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. అయితే జిల్లాలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన మార్వాడీలు, రాజస్థానీయులు, గుజరాతీయులు దశాబ్దాలకు పైగా స్థిరవాసులుగా నివసిస్తున్నారు. ఈనేపథ్యంలో వేడుక సందడి ఉమ్మడి జిల్లాలోనూ ఏటా బాగా కనిపిస్తోంది. రాఖీ పౌర్ణమి సందర్భంగా మార్కెట్లో విభిన్న రకాల డిజైన్లలో, వివిధ సైజుల్లో ఆకర్షణీయమైన రక్షాబంధనాలు వ్యాపారులు అమ్మకాలకు పెట్టారు.

### సోదర ప్రేమకు ఆలవాలంగా...

మానవతా విలువలు పతనమవుతున్న నేటి ఆధునిక కాలంలో రక్షాబంధన్ వేడుకకు ప్రత్యేకత ఉంది. సోదర సోదరీమణుల మధ్య ప్రేమాభిమానాలను ఇది పటిష్టపరుస్తోంది. వేడుక రోజున సోదరి తన సోదరుడి కుడిచేతికి రాఖీ కట్టి, నుదుట తిలకం దిద్ది మిఠాయిలు తినిపిస్తారు. ఆ తర్వాత సోదరుల నుంచి కానుకలు స్వీకరిస్తారు. రక్తం పంచుకుపుట్టిన సోదరుల మధ్యే కాదు, ఏ బంధుత్వం లేకున్నా సోదరుడు అన్న భావనతో స్త్రీలు రాఖీ కట్టడం ఒక సంప్రదాయం. సోదరీ సోదరుల అనుబంధానికి గుర్తుగానే కాకుండా ఆత్మీయుల మధ్య కూడా ఐకమత్యానికి, పరస్పర సహకారానికి చిహ్నంగా ఈ వేడుక నిర్వహిస్తున్నారు.

### ఆలయాల్లో శ్రావణ పౌర్ణమి సందడి...

ఏడాదిలో వచ్చే పౌర్ణమిల్లో శ్రావణ పౌర్ణమికి ప్రత్యేకత ఉంది. ఈ మాసంలో వచ్చే పౌర్ణమిని రాఖీ పౌర్ణమి, శ్రావణ పూర్ణిమ, జంధ్యాల పూర్ణిమ వంటి పేర్లతో పిలుస్తారు. ఈ పౌర్ణమి రోజునే జగద్గురువైన నారాయణుడు హయగ్రీవ స్వామిగా అవతరించారని పురాణాలు చెబుతాయి. అందుకని శ్రావణ పౌర్ణమి రోజునే హయగ్రీవ జయంతి నిర్వహిస్తారు. నగరంలోని వివిధ శైవ, వైష్ణవ ఆలయాల్లో శ్రావణ పౌర్ణమి సందర్భంగా దీపారాధన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు.. కురవి మండల ప్రతినిధి డిఎస్ రమేష్..

# టేకులపల్లి మండలంలో పలు గ్రామంలో వైద్య శిబిరం



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది తో కలిసి మండలంలోని పెట్రాంచలక, కొత్త తండా, కిష్టారం, తొమ్మిదవ మైల్ తండా, రాంపురం, గంగారం, దుబ్బ తండా, బొమ్మనపల్లి, మంగలి తండా, గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి రక్త పరీక్షలు నిర్వహించి తగు చికిత్సను అందించడం జరిగింది ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగించి మందులు పంపిణీ చేయడం జరిగినది. అనంతరం గ్రామాలలో లార్వాను గుర్తించి నీటిని పారబోయడం జరిగింది ఈ సందర్భంగా ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడంతో ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆసుపత్రి మెట్లు ఎక్కకుండా జీవించాలంటే ప్రతీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండడం అవసరమని వ్యాధుల బారిన పడిన తర్వాత బాధపడే కంటే అవి రాకుండా అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ విధిగా వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ అదే సమయంలో ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎటువంటి నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలని వారానికి రెండు సార్లు డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని దోమ కుట్టడం ద్వారా వచ్చే గున్యా జ్వరాలు ఇప్పుడు అధికంగా నమోదవుతున్నాయి కాబట్టి దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా చూసుకోవాలని గాలి ద్వారా వ్యాపించే వైరల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జలుబు



దగ్గు జ్వరాలు ఉన్నవారు కుటుంబ సభ్యులకు మరియు ఇతరులకు వ్యాపించకుండా మాస్కులు ధరించాలని, అలాగే ఈ సీజన్ లో కలుషితమైన నీటి ద్వారా, కలుషితమైన ఆహారాలు భుజించడం ద్వారా టైఫాయిడ్ కామెర్లు వాంతులు విరోచనాలు ప్రభలుతాయి కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో బహిరంగ ప్రదేశాలలోని అపరిశుభ్రమైన ఆహార పదార్థాలు నీరు తీసుకోవద్దని వైద్య సిబ్బంది సూచించారు ఈరోజు ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాలలో వైద్యాధికారి డాక్టర్ దినేష్ తో పాటు ఆరోగ్య విస్తరణాధికారి దేవా, పబ్లిక్ హెల్త్ నర్సు చంద్రకళ, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, నాగుబండి వెంకటేశ్వర్లు, హెల్త్ విజిటర్ కౌసల్య, దనసరి రాంబాబు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ శైలజ, హారిక, ఇంద్రజ, ధరణి, ఏఎన్ఎంలు వీరభద్రమ్మ, స్వప్న, వెంకటరమణ, సైదమ్మ, మానస, కళావతి, అనసూర్య, లక్ష్మీబాయి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కి రాఖీ కట్టిన చెల్లి



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ క్యాంపు కార్యాలయంలో రాఖీ పండుగ పర్వదినాన అన్నా చెల్లెల, అక్క తమ్ముళ్ల ఆత్మీయతకు ప్రతీక రాఖీ పండుగ ఈ రక్షాబంధన్ శుభవేళ అందరి ఇంట్లో ఆనందాలు వెల్లివిరియాలనీ ఆకాంక్షిస్తూ సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారి యొక్క సోదరి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే వారి ఈ బంధం నిండు నూరేళ్లు ఆనందకరంగా, సంతోషదాయకంగా సాగాలని నిండు మనసుతో వారి చెల్లెలిని ఆశీర్వదించారు..

## సీ.ఐ బానోత్ కాశీరామ్ ను పరామర్శించిన

### బానోత్ రామన్న నాయక్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా గూడూరు మండలంలోని ఏపూరు గ్రామంలోని టేకుల తండాకు చెందిన సీ.ఐ బానోతు కాశీరామ్ ను తెలంగాణ ఉద్యమ నేత, నవ తెలంగాణ విద్యార్థి సంఘం(ఎన్టీవీఎస్?) రాష్ట్ర అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్? పరామర్శించారు. ఇదే మండలంలోని పడమటి తండాకు చెందిన కాశీరామ్? మామ అజ్మీరరాజు ఆదివారం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రామన్ననాయక్? సోమవారం పడమటి తండాలో సీ.ఐ కాశీరామ్?, వారి కుటుంబా సభ్యులను పరామర్శి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. బానోత్ రామన్న నాయక్? వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ వార్డు సభ్యుడు కాయితోజు దేవేంద్ర చారి, భూక్య బిక్కు నాయక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): సోదర సోదరీమణులు ఒకరికి ఒకరు అండగా ఉంటామని భరోసా ఇచ్చే పండుగ అయిన రాఖీ పండుగ మానవ సంబంధాలకు, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే పండుగను అన్నా చెల్లెళ్ళు, అక్కాతమ్ముళ్ళ మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా జరుపుకునే పండుగ ఈరోజు టేకులపల్లి మండలంలో ఘనంగా జరుపుకున్నారు ఒకరినొకరు ఆప్యాయతంగా పలకరించుకొని ప్రేమను అనురాగాలు పంచుకున్నారు అన్నా చెల్లెల అక్క తమ్ముళ్లు ఆత్మీయతలకు ప్రతీక రాఖీ పండుగ ఈ రక్ష బంధన్ అందరి పిల్లల్లో ఆనందోత్సవాలతో పిల్ల పాపలతో ప్రతి ఒక్కరు రాఖీ పండుగ జరుపుకోవడం జరిగింది

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మనసున్న మహారాజు వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి

### గుగులోత్ రాములు నాయక్ మాజీ వైస్సార్సీపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు



మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): రాఖీ పండుగ సందర్భంగా మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మనసున్న మహారాజు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రాఖీ కట్టడం జరిగింది. అలాగే గతంలో వారు చేసిన అభివృద్ధి కార్యక్రమలు అయినా 108, 104, అలాగే మీరు ప్రవేశ పెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ వల్ల పెద్ద పెద్ద హాస్పిటల్ లో వైద్యం చేయించుకోలేని వారికీ ఈ పథకం ఎంతో ఉపయోగపడి చాలా మందికి గుండె ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. రైతు రుణమాఫీ, గడ్డి గుడిసెలో ఉండే మేము మీరు ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్ళు వల్ల మా లంబాడ ప్రజలలలో చాలా మార్పు వచ్చింది, కూలి లేని పేద వారికి మీరు ప్రవేశ పెట్టిన ఉపాధి హామీ పథకం చాలా మంది కి ఆకలి తీర్చింది, ఇతర సంక్షేమ పథకాలు ఎప్పటికి ప్రజల జీవితాల్లో చిరస్మాయి నిలుస్తూ ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ ప్రస్తుతానికి మీరు మా మధ్యన లేకున్నా మీ జ్ఞాపకాలు ఎప్పటికి చెరగని ముద్ర అని గుర్తుచేసుకున్న గుగులోత్ రాములు నాయక్ మాజీ వైస్సార్సీపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా నాయకులు.

## ధరణీ సమస్యలకు త్వరలోనే చరమగీతం..



### మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు

బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఓ పెద్ద మనిషి.. ఓ ఉన్నతాధికారి కలిసి కుట్ర పూరితంగా రాత్రికి రాత్రి తీసుకొచ్చిన ధరణీ పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజలు అనుభవిస్తున్న కష్టాలకు, బాధలకు త్వరలోనే చరమగీతం పాడబోతున్నట్టు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం టూరిజం ప్లాజాలో తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన చర్చావేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మంత్రి మాట్లాడారు. రైతులకు భూమి చిక్కులు కూడా లేకుండా చేసే ఆదర్శవంతమైన నూతన రెవెన్యూ చట్టం 2024ను తీసుకొస్తామని ప్రకటించారు. చట్టాలు సరిగ్గా చేయకపోతే వాటి ఫలితాలు ఎలా ఉంటాయో గత ప్రభుత్వం తీసుకొచ్చిన 2020 రెవెన్యూ చట్టమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. సామాన్యుడి నుంచి మేధావి వరకు అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకోవడానికి ముసాయిదా చట్టాన్ని పబ్లిక్ డొమైన్ లో పెట్టడంతో పాటు ఇలాంటి చర్చవేదికలను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులకు, ప్రజలకు రెవెన్యూ సేవలు అందుబాటులో లేకుండా పోయాయి. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించేవిధంగా కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకొచ్చి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు.

# “ పేదోళ్ల రాజు “ సర్వాయి పాపన్న!!

### తెలంగాణ చత్రపతిగా గుర్తింపు!!

### జయంతి వేడుకల్లో టి, గోవిందు గౌడ్!!



టి ,గోవింద్ గౌడ్ గౌడ సంఘం నాయకులు

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఆంగ్లేయులు మనదేశంపై కన్నేయడం కన్న ముందే..సామ్రాజ్య కాంక్షతో దేశాన్ని.. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న కొందరు పాలకుల అరాచకాన్ని ఎదిరించి తానే సొంతంగా రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్న యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్. ఆగస్టు 18న తెలంగాణ రాష్ట్రంలో ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమని కొల్లాపూర్ తాలూకా గౌడ సంఘం ఉపాధ్యక్షులు యువ నాయకులు తిరుమనుదాసు గోవిందు గౌడ్ అన్నారు,ఆయన జయంతి . సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలో సర్దార్ సర్వాయి బాబర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ,చరిత్ర తిరగరాసిన మహా గొప్ప వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్న గోవింద్ గౌడ్ అన్నారు, 17వ శతాబ్ధంలో..అంటే..అప్పటికి ఆంగ్లేయులు ఇంకా భారతదేశంపై కన్నేయడం కన్నా ముందు.. సామ్రాజ్యవాద కాంక్షతో దేశాన్ని.. మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న మొఘల్ పాలకుల అరాచకాలను, భూస్వాములు, దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఏకంగా గోల్కొండ కోటనే ఏలిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న. చరిత్రలో నిలిచిపోయాడని అన్నారు,దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన ఎందరో మహనీయుల జీవితాలు మనకు ఆదర్శం..వారి జీవిత చరిత్రలు ఇప్పటికీ పుటలు పుటలుగా చదువుతూనే ఉన్నారని..కానీ ఆ



చరిత్ర పుటల్లో కొందరి అమరవీరుల త్యాగాలకు సరైన స్థానం దక్కలేదని అలాంటి వారిలో ఒకరు సర్దార్ సర్వాయి పాపన్న మొగల్ సామ్రాజ్యంలో ప్రభువుల అండదండలు చూసుకుని అరాచకాలకు పాల్పడుతున్న జమీందార్లు, జాగీర్దార్ల పెత్తనానికి ఫుల్‌స్టాప్ పెట్టి.. అట్టడుగువర్గాల మనుగడ కోసం తనకు తెలియకుండానే కత్తి పట్టిన సర్దార్ సర్వాయి పాపన్న ఆ తర్వాత చరిత్రనే తిరగరాశాడని టి, గోవిందు గౌడ్ అన్నారు,రాచరికపు వ్యవస్థపై రిగిలిన వ్యతిరేకత ఒకప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లా.. ప్రస్తుతం జనగాం జిల్లాలో ఉన్న రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్? సర్దార్ సర్వాయి పాపన్న సొంత గ్రామం. గౌడ కులంలో పుట్టిన పాపన్న చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయాడనీ తల్లి సర్వమ్మే అన్నీ తానై అతడిని పెంచి పెద్దచేసింది. చిన్నతనం నుంచే జమీందార్లు, దొరల అరాచకాలను చూస్తూ పెరిగిన సర్వాయి పాపన్నలో సహజంగానే రాచరికపు వ్యవస్థపై వ్యతిరేకత కూడా పెరుగుతూ వచ్చిన సందర్భంలో తల్లి కోరిక మేరకు గౌడ కుల వృత్తిని చేపట్టిన సర్వాయి పాపన్నకు.. దొరల చేతుల్లో, మొగల్ సామ్రాజ్య సైనికుల చేతిలో ఎదుర్కొన్న అవమానాలు వారిపై ఉన్న వ్యతిరేకభావాన్ని మరింత పెరిగేలా చేశాయని ఆయన అన్నారు , తన స్నేహితులైన చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీర్ సాహేబ్‌లతో కలిసి తమ చుట్టూ జరుగుతున్న అన్యాయాలు, అరాచకాల గురించి వివరించి వారిలో చైతన్యం రగిల్చాడు.

### తెలంగాణ గల్లీ నుంచి ఢిల్లీ వరకూ గడగడలాడించిన సర్దార్

బహుజనుల నుంచి భారీ మద్దతు కూడగట్టుకున్న సర్వాయి పాపన్నకు అనుకోకుండానే ఒకరోజు ఊహించని ఘటన ఎదురైందని గ్రామాల్లో శిస్తులు వసూలు చేసుకుని గోల్కొండ కోటకు తిరిగి వెళ్తున్న సైనికులు.. సర్వాయి పాపన్న కల్లు గీసే తాటి చెట్ల వద్ద ఆగి ఎప్పటిలాగే ఎలాంటి రుసుము ఇవ్వకుండా కల్లు సేవించారు అదే సమయంలో తన స్నేహితుడిపై దాడి చేశారు. ఆ దాడిని అడ్డుకున్న పాపన్న అక్కడికక్కడే ఆ సైనికుడి మెడ నరికేశాడు..తనపై దాడికి దిగిన మిగిలిన సైనికుల పనిపట్టి ఆ సైనికులు వసూలు చేసిన శిస్తును తిరిగి అక్కడి గ్రామాల్లో పేదలకు పంచిపెట్టడంతో మొదలైన సర్వాయి పాపన్న ఉద్యమం ఢిల్లీని గడగడలాడించేవరకూ సాగిందని అన్నారు, సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న సామాన్యుడు రాజ వంశానికి చెందినవాడు కాదు..రాజుల అండదండలు లేవు..కానీ అతి సామాన్యుడైన సర్వాయి పాపన్న తనకంటూ ఓ సామ్రాజ్యాన్ని తయారు చేసుకున్నాడని. అంతకన్నా ముందుగా ప్రజలను దోచుకుతింటున్న పెత్తందార్ల పనిపట్టాడు. జమిందార్లు, దొరలు దోచుకున్న సొమ్మును తిరిగి దోచుకుని ప్రజలకు పంచుతూ..మరోవైపు ఆయుధాలు సమకూర్చుకున్నాడు.తాను పుట్టి పెరిగిన ఖిలాషాపురంలోనే ఒక పెద్ద శత్రుదుర్భేద్యమైన దుర్గాన్ని నిర్మించాడు. అక్కడి నుంచే తన రాజ్యపాలన ఆరంభించాడని. తన సైన్యాన్ని వెంటేసుకుని వెళ్లి చిన్న చిన్న సంస్థానాలు, దొరల గడీలపై దాడులు చేసి వాటిని ఆక్రమించుకున్నాడని రాజ కుటుంబంలో పుట్టకపోయినా.. రాజనీతిజ్ఞని ప్రదర్శిస్తూ పేదోళ్లకు రాజయ్యాడు, అరాచకుల సింహస్వప్నంగా మారాడు. అలాంటి సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ఈరోజు ఆ యోధుడిని గుర్తుచేసుకునే ఈరోజు ఎంతో విశిష్టత ఉందని టి,గోవిందు గౌడు అన్నారు, ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మాజీ సర్పంచ్ కౌన్సిలర్ పి శ్రీదేవి గౌతమ్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పబ్బ ఎల్ల గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సుదర్శన్ గౌడ్, వెంకటస్వామి గౌడ్, రామకృష్ణ గౌడ్, మధుసూదన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

# పేమకు ప్రతిరూపం రక్షాబంధన్!!

### ప్రేమానురాగాలకు ప్రతిరూపం!!

### తెలంగాణలో ఘనంగా రక్షాబంధన్!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సోమవారం రాఖీ పండుగ రక్షాబంధన్ ఘనంగా వైభవంగా జరుపుకున్నారు, సోదరులకు సోదరి కట్టే రాఖి జీవితాంతం ప్రేమానురాగాలకు ప్రతిరూపకంగా ఈ పండుగను రక్షాబంధన్ పండుగ ఈ రాష్ట్ర ప్రజలు కు ప్రత్యేకత రాఖీ అంటే రక్షణ బంధం ఇది



అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల మధ్య ప్రేగు బంధం తో సమానం ఈ పండుగ యావత్తు రాష్ట్రం మొత్తం జరుపుకున్నారు, ప్రతి సంవత్సరం శ్రావణమాసం పౌర్ణమి రోజు వచ్చే రాఖీ పండుగ తెలుగు ప్రజలకు ఎంతో విశిష్టత ప్రత్యేకత అంతరించుకున్నదని చెప్పవచ్చు, రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి అనే పిలిచే ఈ పండుగను తెలంగాణలో ఆంధ్రప్రదేశ్ లో



మహిళలు అత్యంత వైభవంగా జరుపుకుంటారు, కొన్ని ప్రాంతాలలో శ్రావణ పౌర్ణమి లేదా జంధ్యాల పౌర్ణమి అని పిలుస్తుంటారు, ఈ పండుగ రోజు అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్లు మధ్య ప్రేమ అనురాగాల సూచకంగా ఈ పండుగ జరుపుకుంటారు, అన్నకు గాని%ర్త% తమ్మునికి గాని ప్రేమ అనురాగంగా సోదరి కట్టే రాఖి అని పిలిచే ఒక పట్టిని కట్టడం ఈ పండుగ ముఖ్య ఉద్దేశం పూర్వం దేవతలకు రాక్షసులకు మధ్య పుష్కరకాలం ఇత్తం జరిగిన సమయంలో యుద్ధంలో ఓడిపోయిన దేవతలు రాజు దేవేంద్రుడు నిర్వీరుడై తన పరివారమంతటికి రాఖీ పౌర్ణమి రోజు మహిళలు సోదరులకు ఇంటికి వెళ్లి ముందుగా కుంకుమ బొట్టు పెట్టి తలపై అక్షంతలు వేసే తర్వాత హారతి ఇస్తూ రాఖీ కట్టడం జరుగుతుంది ఆ తర్వాత అన్న తమ్ముళ్ల కు స్వీట్ తను తినిపించి ప్రేమానురాగాలను పంచుకుంటారు, ఆపదలో ఉన్న ఇంటి ఆడపడుచు తన సోదరులకు రాఖీ కట్టి అనుబంధాన్ని తెచ్చుకుంటారు, ఈ పండుగ రోజు ఎక్కడ ఉన్నా అక్క చెల్లెలు తమ తమ అన్న తమ్ముళ్ల దగ్గరకు ఎంత దూరం ఉన్నా కూడా వెళ్లి రాఖీ కట్టి తమ అన్న తమ్ముళ్ల ఆశీర్వాదం తీసుకొని వస్తుంటారు, ప్రతిఫలంగా అన్న తమ్ముళ్లు రాఖీ కట్టిన తమ అక్కచెల్లెళ్లకు తమకు తోచిన విధంగా



సహాయం కొత్త కొత్త దుస్తులు ఇతర వస్తువులు ప్రేమతో ఇవ్వడం ఆనవాదిగా వస్తుంది, ఈ పండుగ ప్రత్యేకతను తెలుగు ప్రజలు చాటుకుంటారు, తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల, నారాయణపేట, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో మహిళలు తమ తమ సోదరులకు రాఖీ కట్టడానికి తండోపతండాలుగా బయలుదేరారు, ముఖ్యంగా ఈ పండుగ శాస్త్రయ పండితుల ప్రకారం మధ్యాహ్నం తర్వాత రాఖీలు కట్టాలని హిందూ సాంప్రదాయ ప్రకారం పండితులు సూచించిన మేరకు మహిళలు మధ్యాహ్న తర్వాత రాఖీ పండుగను జరుపుకున్నారు,

# అవినీతి కేసులన్నీ అటకెక్కించేశారు

భగత్‌నగర్, : కాంగ్రెస్ డిల్లీ పెద్దలతో కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నాడని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆయనపై ఉన్న అవినీతి కేసులన్నింటిని అటకెక్కించిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ విమర్శించారు. సోమవారం నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంచి ముహూర్తం చూసుకుని బీఆర్ఎస్ కాంగ్రెస్‌లో విలీనమవడమే తరువాయి అన్నారు. మాట ముచ్చటతో సహా కాంగ్రెస్ ఢిల్లీ పెద్దలకు కప్పం కూడా చెల్లించారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబాన్ని జైలులో వేస్తామన్న వారు ఇప్పుడు సైలెంట్ అయ్యారన్నారు. విలీనంపై కాంగ్రెస్‌తో కేసీఆర్ మాట ముచ్చట పూర్తయినట్లు తమకు సమాచారముందని తెలిపారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ చేస్తున్న ప్రచారానికి, వాస్తవానికి పొంతనేలేదన్నారు. సోనియాగాంధీ పుట్టినరోజు నాడు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి కొందరికే చేశారన్నారు. 40 వేల కోట్ల రుపాయలు మాఫీ చేస్తామని చెప్పి రూ. 17 వేల కోట్లు మాత్రమే ఖర్చుచేసి సోనియా గాంధీనే మోసం చేశారన్నారు. రైతు భరోసా, విద్యార్థి భరోసా, విద్యాభరోసా, మహాలక్ష్మి వంటి ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారన్నారు. ఇవన్నీ అడుగుతుంటే బీజేపీలో బీఆర్ఎస్ విలీనమంటు డ్రామాలాడుతున్నారన్నారు. అవినీతి కుటుంబ పాలన విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు జోడీ పార్టీలేన్నారు. అందుకే ఆ రెండుపార్టీలు ఒక్కటవుతున్నాయన్నారు. బీఆర్ఎస్‌ను విలీనం



చేసుకోవాల్సిన ఖర్మ బీజేపీకి లేదన్నారు. ఆ అవసరం కాంగ్రెస్‌కే ఉందన్నారు. కాంగ్రెస్‌లో అందరూ సీఎం కావాలనుకునే వాళ్లే ఎవరు ఎప్పుడు హ్యాండిస్తారో తెలియడం లేదన్నారు. అధికారాన్ని పదిలం చేసుకునేందుకు ఎమ్మెల్యేలను చేర్చుకుంటూ, విలీనం చేసుకునేందుకు సిద్ధమయ్యారన్నారు. అవినీతి, కుటుంబ పాలనకు బీజేపీ దూరమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజల గురించి పట్టించుకోవడం మానేసి, పాలనను గాలి కొదిలేసిందని విమర్శించారు. కరీంనగర్ జిల్లాలో సానీరు విడుదల చేయాలని ప్రజలు కోరుతున్నారన్నారు. సాగు, తాగునీటికి ఇబ్బందిలేకుండా వెంటనే సగుమీక్ష నిర్వహించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

# ఏపీ ప్రజలకు శుభవార్త.. త్వరలోనే విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు



ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్రం శుభవార్త చెప్పింది. విశాఖ కేంద్రంగా త్వరలోనే రైల్వే జోన్ ఏర్పాటు చేయనున్నట్లు రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంపై సమన్వయంతో పని చేస్తున్నాయని మంత్రి వెల్లడించారు. ఏపీ ప్రజల ఆశలు త్వరలోనే నెరవేరబోతున్నాయని.. ఇరు ప్రభుత్వాల అధికారుల మధ్య సానుకూలంగా చర్చలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు ఉన్న అడ్డంకులన్నీ తొలగిపోయినట్లు చెప్పారు. భూకేటాయింపు, ఇతర అంశాలపై రాష్ట్ర సర్కారు నుంచి పూర్తి సహకారం ఉందని వెల్లడించారు. అతిత్వరలోనే విశాఖ రైల్వే జోన్ కేంద్ర కార్యాలయ నిర్మాణానికి అవసరమైన సన్నాహాలకు సిద్ధమవుతామని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మరోవైపు విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు కోసం గతంలోనే కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. కార్యాలయం ఏర్పాటు కోసం స్థలం విషయంలో ఆలస్యం జరుగుతూ వస్తోంది. కేంద్ర ప్రభుత్వం అడిగిన 52 ఎకరాల భూమిని పమకూర్చడంలో జాప్యం జరిగింది. తాజాగా రైల్వేశాఖ మంత్రి ప్రకటనతో ఉత్తరాంధ్ర వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఏపీలో ఫాక్స్ కాన్ మెగా సిటీ.. ఆ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం





ఆంధ్రప్రదేశ్ లో భారీగా పెట్టుబులకు ఫాక్స్ కాన్ సంస్థ ముందుకొచ్చింది. ఈ మేరకు మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ప్రభుత్వం, సంస్థ ప్రతినిధులు మధ్య సూత్రప్రాయ ఒప్పందం జరిగింది. ఉండవల్లిలోని నివాసానికి వచ్చిన ఫాక్సాకాన్ బృందానికి లోకేస్ స్వాగతం పలికారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అవకాశాలను మంత్రి లోకేశ్ వారికి వివరించారు. త్వరలోనే దేశంలో ఈవీ, ఎలక్ట్రానిక్ పాలసీలు తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పరిశ్రమలకు రాయితీ కల్పించే విధానం కూడా రూపొందిస్తున్నామని చెప్పారు. ఏపీలో ఫాక్స్ కాన్ మెగా మ్యానుఫ్యాక్చరింగ్ సిటీ నిర్మాణం చేయాలని కంపెనీ ప్రతినిధులను లోకేశ్ కోరారు. ఏపీలో ఎలక్ట్రానిక్ వాహనాలు, సెమీ కండక్టర్లు, డిజిటల్ హెల్త్, మ్యానుఫ్యాక్చరింగ్ కంపోనెంట్స్ తయారీకి సంబంధించిన ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ తెలిపింది. సీఎం చంద్రబాబు చొరువతో 2014 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్ కి వచ్చిన పలు కంపెనీలలో ఫాక్స్ కాన్ కూడా ఒకటి అని లోకేష్ గుర్తుకు చేసారు. ఈ సంస్థ నిర్మించే మెగా సిటీ ఏర్పాటుకు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

# గురుకుల విద్యాసంస్థలపై ఆ బాధ్యత అధికారులదే.. డిప్యూటీ సీఎం సంచలన వ్యాఖ్యలు



రాష్ట్రంలోని గురుకుల విద్యాసంస్థలపై సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. గురుకుల పాఠశాలల స్థల సేకరణ, డిజైన్స్ త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రూ.5 వేల కోట్లతో 30 ప్రదేశాల్లో 120 గురుకుల పాఠశాలల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకున్నదని తెలిపారు. విద్యార్థులకు వసతుల కల్పనపై ఈనెల 29లోపు చెక్ లిస్టు తయారు చేయాలని ఆదేశించారు. ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులను విడుదల చేయించుకునే బాధ్యత అధికారులదే అన్నారు. రాష్ట్రంలోని అనేక గురుకులాలు అద్దె భవనాల్లో కొనసాగుతుండటంతో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని.. వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అంతేకాదు.. అపరిశుభ్రతకు నిలయంగా మారాయని, కాస్ రూంలకు డోరు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తక్షణమే ఆ సమస్యలు అన్నింటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశాలు జారీ చేశారు.

## తల్లితండ్రులను కోల్పోయిన దుర్గకు సీఎం రేవంత్ రెడ్డి బాసట



తల్లితండ్రులను కోల్పోయిన దుర్గకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసటగా నిలిచారు. బాలికకు అన్ని విధాలా అండగా నిలవాలని నిర్మల్ కలెక్టర్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తల్లి ఆత్మహత్యతో ఒంటరిగా మిగిలిపోయిన బాలిక దుర్గకు అన్ని విధాలా అండగా నిలుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. నిర్మల్ జిల్లా తానూర్ మండలం బేల్‌తరోడా గ్రామానికి చెందిన ఒంటరి మహిళ మేర గంగామణి (36) శనివారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది. దీంతో ఆమె ఏకైక కుమార్తె దుర్గ (11) అనాథగా మిగిలింది. తల్లి అంత్యక్రియలకు డబ్బులేకపోవడంతో దుర్గ భిక్షాటన చేసింది. ఈ విషయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించారు. బాలికకు విద్యా, వైద్యం, ఇతర అవసరాలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ అభిలాష్ అభినవ్‌ను ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశం మేరకు బాలికకు ఉచిత విద్య అందించేందుకు గురుకుల పాఠశాలలో చేర్చుతామని కలెక్టర్ వెల్లడించారు. వైద్య, ఇతర సమస్యలేమైనా ఉంటే వాటిని వెంటనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.

# జగన్మోహన్ రెడ్డిని ఇబ్బంది పెట్టేందుకే చంద్రబాబు ఢిల్లీ టూర్..? ఇందులో నిజమెంత..

ఏపీలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం.. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులపై దృష్టి పెట్టింది.. అమరావతి నిర్మాణంతో పాటు.. సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు అవసరమైన నిధులను సమకూర్చుకుంటోంది.. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తక్కువ సమయమే కావడంతో అందరూ పాలన మీద దృష్టి పెట్టారు.. ఈ క్రమంలో వైసీపీ యాక్టివ్ అవుతోంది.. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పడిలేచిన కెరటం లాగా పోరాటాలకు సిద్ధమవుతున్నారు.. ఇది టీడీపీ అధినేత చంద్రబాబుకు మింగుడు పడటం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రధాని మోడీతో భేటీ అయ్యారు..అనంతరం కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షాను కలిశారు.. ఈ భేటీ అంతా నిధులు, పరస్పర సహకారాలు అనేది తెలుగుదేశం పార్టీ నేతలు బయటికి చెబుతున్న మాట.. కానీ ఇంటర్నల్ గా జగన్మోహన్ రెడ్డే లక్ష్యంగా చంద్రబాబునాయుడు ఢిల్లీకి వచ్చారని హస్తినలో టాక్ నడుస్తోంది. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో ధర్నా చేసిన అంశంతో పాలు పలు విషయాలు ప్రధానితో చంద్రబాబు చర్చించారనే ప్రచారం ఊపందుకుంది.. ఇండియా కూటమికి జగన్ దగ్గరవుతున్నారని మోడీ దృష్టిలో పెట్టి.. అతనిపై ఉన్న కేసులను తిరగతోడాలనే విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారని.. తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు.. ఆదిలోనే జగన్మోహన్ రెడ్డి దూకుడుకు అడ్డుకట్ట వెయ్యకపోతే.. ఏపీలో కూటమి పార్టీలకు మనుగడ కష్టమని మోడీవద్ద ప్రస్తావించారని జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి.. జగన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా ఆచితూచి వ్యవహరిస్తోంది.. చంద్రబాబును నమ్ముకుని.. జగన్ ని దూరం చేసుకోవడం సరైనది కాదనే భావనలో కమలనాధులు ఉన్నారనే చర్చ నడుస్తోంది.. మొత్తంగా చంద్రబాబు పర్యటన సారాంశం కొద్ది రోజుల్లో తెలిసే అవకాశముంది..

# పౌర్ణమి సందర్భంగా బగలాముఖీ శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు

- బగలాముఖీ నామస్మరణతో మార్మోగిన శివ్వంపేట బగలాముఖీ శక్తిపీఠం
- అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి మహా చండి హోవనము
- అమ్మవారి భక్తులకు అన్నదానం చేసిన శ్రీగురుపీఠం పౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ - రమాదేవి దంపతులు..



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్):** ప్రపంచంలోనే ఎక్కడ లేని విదంగా, దేశంలోనే మొట్టమొదటి సారిగా మండల కేంద్రమైన శివ్వంపేటలో బగలాముఖీ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో



అనతికాలంలోనే నిర్మితమై భక్తుల కొంగు బంగారమై, కోరిన కోరికేలను తీర్చడమే కాకుండా తనను నమ్మిన భక్తుల ప్రతిభందకాలను తొలగిస్తున్న శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో పౌర్ణిమా పర్వదినం సందర్భంగా సోమవారం అమ్మవారి ఉపాసకులు బ్రహ్మర్షి, శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో మహామంత్ర హోవనము నిర్వహించడం జరిగినది.అమ్మవారి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

### బగలాముఖీ అమ్మవారికి మహాచండి హోవనము..

అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర ఆధ్వర్యంలో పౌర్ణమ పర్వదిన సందర్భంగా సోమవారం ఉదయం నుండి అమ్మవారికి హరిద్రార్చన అభిషేకం,అష్టోత్తర శతనామర్చనలు, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను నిర్వహించడం జరిగినది. శక్తిపీఠం ప్రాంగణంలో బగలాముఖీ అమ్మవారికి మహమంత్ర హోవనముతో అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించడం జరిగినది.

### కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారి సేవలో పాల్గొన్న శ్రీగురుపీఠం చైర్మన్ శివకుమార్ గౌడ్ దంపతులు

పౌర్ణిమ పర్వదినం సందర్భంగా తన కుటుంబ సభ్యులతో కలిసి బగలాముఖీ అమ్మవారి దర్శనం చేసుకున్న శ్రీగురుపీఠం పౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ - రమాదేవి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. అనంతరం అమ్మవారి సేవలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించడం జరిగినది.

### మహమంత్ర హోవనములు పాల్గొన్న ప్రముఖులు...

ఆదివారం జరిగిన బగలాముఖీ మహామంత్ర హోవనములో స్థల దాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూప దంపతులు, తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు, శ్రీగురుపీఠం పౌండర్ చైర్మన్ శివకుమార్ గౌడ్ దంపతులు,బగలాముఖీ శక్తిపీఠం ప్రధాన అర్చకులు సంతోష్ కుమార్ శర్మ, శాస్త్రుల వివేక్ శర్మ,నాయకులు ఉప్పల గోవింద్ గుప్త,ముద్దగల్ల లక్ష్మీ నర్సయ్య, వర్గంటి రమేష్ గుప్త, మొగుడంపల్లి భాస్కర్ గుప్త, కొత్తపేట నర్సిములు గౌడ్, పత్రాల రాజు గౌడ్, పిల్లుట్ల డాక్టర్ సంద్ర సుదర్శన్, వీరాస్వామి గౌడ్, వడ్ల బ్రహ్మచారి, కిషన్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



### అమ్మవారి భక్తులకు శివకుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం...

ప్రతి పౌర్ణమ పర్వదినం సందర్భంగా మాదిరిగానే ఆదివారం జరిగిన పౌర్ణమ పర్వదిన మహామంత్ర హోవనములో పాల్గొన్న భక్తులందరికి శ్రీగురుపీఠం ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ -రమాదేవి దంపతులు తమ స్వంత డబ్బులతో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అన్నదానం చేసిన శివకుమార్ గౌడ్ దంపతులను అమ్మవారి ఉపాసకులు వెంకటేశ్వర శర్మ అభినందించారు.

# సలాం సమ్మిగౌడ్, రాఖీ భాయ్ గా మారిన సమ్మయ్య గౌడ్

రాఖీ అంటే రక్త సంబంధీకులే కాదు, ఆత్మబంధువులను కూడా కలిపేది

ఆత్మీయతను పంచిన ఆడపడుచులు

చేసిన సాయాన్ని గుర్తు చేసుకున్న వైనం, సమ్మిగౌడ్‌కు వెల్లువలా రాఖీలు



మానుకోట జిల్లా**(గౌతమ్ న్యూస్):** మానుకోట జిల్లా, కేసముద్రం మండలంలో ఆపద వచ్చిందంటే ఆపన్నహస్తం ఇచ్చే మా అన్న సమ్మన్నకు ఎలాగైనా వెళ్లి రాఖీ కట్టాలని అనుకున్నారు ఆ



ఆడపడుచులు, తమకు చేసిన సాయాన్ని గుర్తు చేసుకుంటు గల్లీలు దాటి, పల్లెలు దాటి రాఖీ కట్టేందుకు బయలుదేరారు. సొంత తోబుట్టువుగా తోడు నిలిచిన సమ్మన్నను చూసి సంతోషపడ్డారు. రాఖీ అంటే రక్షాబంధనం. ఎందరో ఆడపడుచులకు అండగా ఉంటూ చేయూతనందిస్తున్న చిలివేరు సమ్మిగౌడ్‌కు రక్షాబంధన్ సందర్భంగా ఎందరో ఆత్మీయులు, ఆత్మబంధువులు ఆయన ఇంటికి తరలివచ్చారు. తమ సొంత అన్నలా భావించి రాఖీలు కట్టారు. తమ ఆత్మీయతను చాటారు. రాఖీ అంటే రక్త సంబంధీకులే కాదు, ఆత్మబంధువులను కూడా కలిపేది. అని ఈ సందర్భంగా గుర్తు చేశారు కేసముద్రం మండల కేంద్రానికి చెందిన సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత, వ్యవస్థాపకులు సమ్మిగౌడ్. తనకు తోబుట్టువులు లేకున్నా ఆ లోటు కనపడకుండా ఇంతమంది అక్కాచెల్లెళ్లు ఉన్నారని ఆయన ఆనందభాష్పాలు కార్చారు. ఈ సందర్భంగా కేసముద్రం మండలంలోని అక్కా చెల్లెళ్లకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షాబంధన్ సాక్షిగా మండలంలోని మహిళలకు ఎలాంటి సమస్య ఉన్నా తాను ఓ తోబుట్టువుగా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా మహిళలకు హామీ ఇచ్చారు. చిలివేరు సమ్మయ్య గౌడ్ కి రాఖీ కట్టిన ఆనందంలో మహిళలు మహా ఆనందాన్ని పొందారు. మహిళలు మాట్లాడుతూ మాకు తోబుట్టువు కానీ సమ్మయ్య గౌడు తోబుట్టు



కన్నా ఎక్కువగా మా మండల ప్రజలను ప్రేమిస్తూ, ఆదరిస్తూ, అందరినీ అక్కున్న చేర్చుకొని, సొంతగా అన్నలా దగ్గర తీసుకుంటున్నాడు. ఇలాంటి వ్యక్తిని జీవితంలో ఎన్నడూ చూడలేదు చూడబోము అంటున్న మండల మహిళా మణులు.

# తల్లులకు గుడ్ న్యూస్ చెప్పిన చంద్రబాబు సర్కార్.. అకౌంట్లలో రూ.15 వేలు

ఏపీలోని ఎన్డీఏ సర్కార్ ప్రజలకు వరుస శుభవార్తలను అందిస్తోంది. ఎన్నికల సమయంలో భారీ హామీలు ఇచ్చి మరీ అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం ఇప్పుడు ఆ హామీల అమలుకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే మెగా డీఎస్సీ, పెన్షన్లు పెంపు వంటి హామీలపై సీఎం చంద్రబాబు సంతకాలు చేయడం జరిగింది.ఇప్పటికే బీమా పథకం సొమ్మును రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.ఇంట్లో వ్యక్తి చనిపోతే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తీసుకొచ్చిన బీమా పథకం సొమ్మును రూ.3 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు మంత్రి సుభాష్ ప్రకటించారు. దీని తర్వాత ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని అందించబోతున్నామని ప్రకటించినప్పటికి , దానిపై విధివిధానాలు పూర్తి కాకపోవడంతో ఈ హామీ అమలు వాయిదా వేయడం జరిగింది. ఆడబిడ్డ నిధి పథకం అమలుకు ఎన్డీఏ సర్కార్ శ్రీకారం చుట్టబోతోంది. మహిళలకు నెలకు రూ.1500 ఇచ్చే పథకాన్ని త్వరలోనే ప్రారంభించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీనికి కావాల్సిన అర్హతలు త్వరలోనే విడుదల చేయనున్నారు. రాష్ట్రంలో 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ఇస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ



ఇచ్చింది. ఆ హామీని నెరవేర్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. సెప్టెంబర్ నెలలో ఈ పథకాన్ని ప్రారంభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. తాజాగా తల్లికి వందనం పథకం అమలుపై కూడా మంత్రి నిమ్మల రామానాయుడు శుభవార్త చెప్పారు. తల్లికి వందనం పథకంలో భాగంగా రాష్ట్రంలో స్కూల్ కు వెళ్తున్న ప్రతి విద్యార్థినికి రూ.15 వేలు త్వరలోనే వారి అకౌంట్లలో జమ చేస్తామని వెల్లడించారు. వీటికి సంబంధించిన అధికారులతో మాట్లాడిన నిమ్మల.. అతి త్వరలో మరిన్ని వివరాలు ప్రకటిస్తామని అన్నారు. ఎన్నికల్లో ప్రకటించిన అన్ని హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# రేవంత్ రెడ్డి పాలన హిట్టా.. ఫట్టా.. తెలంగాణా ప్రజలు ఏమంటున్నారు..



హైదరాబాద్, : సీఎంగా..ప్రజా సమస్యలను పరిష్కరించడం ఎంత ముఖ్యమో.. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండటం కూడాఅంతే ముఖ్యం.. అ రెండింటిల్లో సక్సెస్ అయితే.. ఆ ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందడం ఖాయం.. గతంలో ఏపీలో రాజశేఖర్ రెడ్డి ప్రజల మన్ననలు పొందారు కాబట్టే.. ఇప్పటికి కూడా ఆయన్ని అందరూ గుండెల్లో పెట్టుకుని కొలుస్తుంటారు.. ప్రజలకు దగ్గరవ్వడం ఎంత కష్టమో..ఒక్కసారి దగ్గరైతే.. దూరమవ్వడం కూడా అంతే కష్టం.. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ లో ఓ చర్చ నడుస్తోంది.. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి 250 రోజులు పూర్తయ్యాయి.. ఈ క్రమంలో ఆయన పాలన హిట్ అయిందా..లేక ఫ్లాప్ అయిందా అనే చర్చ కాంగ్రెస్ పార్టీతో పాటు.. తెలంగాణాలో చర్చలకు దారి తీస్తోంది.. ఈ వ్యవహారంపై ఓ న్యూస్ ఏజన్సీ సర్వే చేయించిందట.. ఈ సర్వేలో కొన్ని సంచలన నిజాలు బయటపడ్డాయి గుసగుసలు వినిపిస్తున్నాయి.. గత ఏడాది నవంబరు-డిసెంబరు మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది.. ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చెయ్యడంతో పాటు.. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు చేరువయ్యారట.. మంత్రులు, ఎమ్మెల్యేలతో నిత్యం టచ్ లో ఉంటూ..అప్పుడుప్పుడు ఆయన కూడా ప్రజలతో ఇంట్రాక్ట్ అవుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణాలో రేవంత్ పాలనపై 72 శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసినట్టు సదరు సర్వే పేర్కొంది.మహిళలకు ఉచిత బస్సు ద్వారా మహిళల్లో ఆదరణ పెరిగిందట..అలాగే విద్యార్థులు, నిరుద్యోగులు కూడా రేవంత్ పాలనపై సంతృప్తిగానే ఉన్నారని సర్వే వెల్లడించింది.. ఈ సర్వేపై బీఆర్ ఎస్ నేతలు తమదైన శైలిలో విమర్శలు సంధిస్తున్నారు.. ముందుంది ముసళ్ల పండుగ అంటూ కొందరు నేతలు సెటైర్లు పేలుస్తున్నారట.. మరో నాలుగేళ్ల పాలన ఉన్న నేపథ్యంలో ప్రజలు ఇలాగే ఆదరిస్తారో లేదో కాలమే నిర్ణయించాలి..

## రైతు రుణమాఫీ కాని వారందరికీ త్వరలోనే చేస్తాం..




హైదరాబాద్: దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో రైతు రుణమాఫీ చేసినట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన రుణమాఫీ దేశ చరిత్రలో ఎప్పుడూ జరగలేదని మంత్రి పేర్కొన్నారు. రైతులను ఏనాడూ పట్టించుకోని బీఆర్ఎస్, బీజేపీ నేతలు పథకం అమలుపై తప్పుడు ప్రచారాలు చేస్తూ వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ ఆగ్రహించారు. ఈ సందర్భంగా ఆయన హైదరాబాద్ జలసౌధలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

### తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు..

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. " కేంద్ర బీజేపీ ప్రభుత్వం, తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అన్నదాతలను ఏనాడూ పట్టించుకోలేదు. పకృతి వైపరీత్యాలకు నష్టపోయిన రైతన్నలను బీఆర్ఎస్ ప్రభుత్వం ఏరోజూ ఆదుకోలేదు. రుణమాఫీ చేతగాని గత ప్రభుత్వం మాపై విమర్శలు చేయడం హాస్యాస్పదం. ఇంత వేగంగా మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్‌దే. కొన్ని కారణాల వల్ల కొంతమందికి మాఫీ జగలేదన్నది వాస్తవం. వారి సమస్య త్వరలోనే పరిష్కరించి నగదు అందజేస్తాం. మాఫీ కాని రైతులను బీఆర్ఎస్, బీజేపీ నేతలు రెచ్చగొడుతున్నారు. వారిని ఉద్దేశపూర్వకంగా రెడ్లపైకి తెస్తున్నారు. ప్రతిపక్షాల మాటలను రైతులు వినొద్దు. త్వరలోనే మీకు పూర్తి రుణ మాఫీ చేస్తాం.

### అందుకే మాఫీ అవ్వలేదు..


రెండుసార్లు రూ.లక్ష రుణమాఫీ ప్రకటించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి, రెండో దశలో చేసిన రుణమాఫీ రైతుల వడ్డీకే సరిపోయింది. అలాంటి నేతలు ఇవాళ మాపై విమర్శలు చేస్తున్నారు. ఏ కారణం చేతనైనా రుణమాఫీ కాకపోతే త్వరలోనే అవుతుంది. రైతులు కంగారు పడాల్సిన పనిలేదు. లక్షా 20వేల ఖాతాల ఆధార్ నెంబర్లు సరిగా లేకపోవడం వల్ల ఆ రైతులకు రుణమాఫీ ఆగింది. అలాగే లక్షా 61వేల అకౌంట్లకు ఆధార్, పాస్ బుక్ పేర్లు వేర్వేరుగా ఉన్నాయి. లక్షా 50వేల ఖాతాల్లో బ్యాంకు తప్పిదాలు ఉన్నాయి. 4లక్షల 83వేల అకౌంట్లకు రేషన్ కార్డు వెరిఫికేషన్ చేయాల్సి ఉంది. మరో 8లక్షల అకౌంట్లకు రూ.2లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్నాయి. వీటన్నింటిని పరిష్కరిస్తాం. రూ.2లక్షలపైన రుణాలు ఉన్న రైతులు పైమొత్తం చెల్లించిన తర్వాత వారికి రుణమాఫీ అవుతుంది. సమస్యల పరిష్కారానికి అన్ని మండల కేంద్రాల్లో ఫిర్యాదు కేంద్రాలు ఏర్పాటు చేశాం. అర్హత ఉన్న ప్రతీ రైతుకు రుణమాఫీ జరుగుతుంది" అని చెప్పారు.

## హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్..!



హైదరాబాద్ నగరమంతా ఒక్కసారిగా అతలకుతలమైంది. ఓ వైపు భారీ వర్షం.. మరో వైపు జనాల ఇబ్బందులు పడుతున్నారు. సొంతూర్లకు రాఖీ కట్టేందుకు మహిళలు బారులు తీరారు. దాదాపు గంటన్నర కి పైగా ఏకధాటిగా కురిసిన వర్షానికి హైదరాబాద్‌లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల పై ఎక్కడికక్కడ నిలిచిపోయాయి వాహనాలు. కేవలం కిలోమీటర్ దూరం ప్రయాణించడానికి దాదాపు అర గంటకు పైగా సమయం పడుతుండటం విశేషం. నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నిలిచింది వర్షపు నీరు. రోడ్లన్నీ జలమయంగా కనిపిస్తున్నాయి. ఇక కాలేజీలు, స్కూళ్లు వదిలే టైమ్ కావడంతో ట్రాఫిక్ క్లియర్ కావడానికి మరి కొన్ని గంటలు పట్టే ఛాన్స్ ఉంది. షేక్‌పేట, ఫిలింనగర్, గోల్కొండ నానక్‌రామ్‌గూడ ప్రాంతాల్లో వాహనదారులకు ఇక్కట్లు పడుతున్నారు. ఇక గచ్చిబౌలిలోనూ భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. ఈస్ట్ జోన్ పరిధిలోని విజయవాడ జాతీయ రహదారి, నాగార్జున సాగర్ హైవే పై కూడా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సకాలంలో బస్సులు రాక అవస్థలు పడుతున్నారు.

## ఏపీలో కరవు అనే మాట వినిపించకూడదు: చంద్రబాబు



నెల్లూరు: రాష్ట్రంలో కరవు అనే మాట వినిపించకూడదని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు దేశానికే అన్నపూర్ణగా ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో.. ఇప్పుడు వ్యవసాయానికి గడ్డు పరిస్థితి వచ్చిందన్నారు. నెల్లూరు జిల్లా పర్యటనకు వెళ్లిన ఆయన.. సోమశిల ప్రాజెక్టును సందర్శించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉన్మాద, రాక్షస పాలన నుంచి బయటకు వచ్చామన్న ఆయన.. రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్యం వచ్చిందని అందరూ హాయిగా ఉన్నారని చెప్పారు. "ప్రజాస్వామ్యంలో బాధ్యత గుర్తెరిగి పని చేయాల్సిందే. రైతులకు నీళ్లు సకాలంలో ఇస్తే బంగారం పడిస్తారు. మొత్తం రిజర్వాయర్లలో 983 టీఎంసీలు నిల్వ చేసుకోవచ్చు. ఇప్పటి వరకు 692 టీఎంసీలు నిల్వ చేసుకున్నాం. 20 ఏళ్ల తర్వాత ఏపీలో ఆగస్టులోనే రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయి. వరుణ దేవుడు కూడా మనల్ని ఆశీర్వదిస్తున్నారు. 70శాతం ప్రాజెక్టుల్లో నీళ్లు వచ్చాయి. నీటిని కాపాడుకోవడం మనందరి బాధ్యత " అని చంద్రబాబు అన్నారు. "డబ్బులివ్వకపోతే కాంట్రాక్టర్ పని చేస్తారా? గేటు పెట్టలేని ప్రభుత్వం ఐదేళ్లు పాలించింది. ప్రాధాన్యతలు తెలిసిన ప్రభుత్వమిది. కష్టాలున్నా.. ఖాళీ ఖజానా ఉన్నా.. ప్రాజెక్టులు పూర్తి చేసే బాధ్యత మాది. పాత రోజులు మరిచిపోవాలని అందరికీ చెబుతున్నా. బాధ్యతగా పని చేయాలి. సకాలంలో పనులు పూర్తి చేయాలి. గత ప్రభుత్వంలో సర్వే రాళ్లపై బొమ్మలకు రూ.700 కోట్లు ఖర్చుపెట్టారు. పేపర్లకు ప్రకటనల కోసం రూ.403 కోట్లు ఖర్చుపెట్టారు. ఈ డబ్బుల్లో రూ.200 కోట్లు ఖర్చు పెట్టినా కొన్ని ప్రాజెక్టులు పూర్తయ్యేవి. రుషికొండ కొట్టేసి రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టించుకున్నారు." అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

# త్వరలో నూతన ఏపీ టెక్స్‌టైల్ పాలసీ

త్వరలో నూతన ఏపీ టెక్స్ టైల్, అపెరల్ మరియు గార్మెంట్స్ పాలసీ తీసుకురానున్నట్లు రాష్ట్ర చేనేత మరియు జౌళి, బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవిత తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర, రాష్ట్రేతర పెట్టుబడుదారులతో మంత్రి సవిత వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం ఏర్పాటు చేస్తోందన్నారు. ముఖ్యంగా టెక్స్ టైల్ రంగంలో నూతన పరిశ్రమల ఏర్పాటుకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. ఇందుకోసం మౌలిక వసతుల కల్పనతో పాటు రాయితీలు కూడా విరివిరిగా అందజేయనుందన్నారు. పరిశ్రమల ఏర్పాటులో త్వరతగతిన అనుమతులివ్వనున్నామన్నారు. టెక్స్ రంగంలో పరిశ్రమల ఏర్పాటు, ఉత్పత్తుల పెరుగుదలకు నూతన ఏపీ టెక్స్ టైల్, అపెరల్ మరియు గార్మెంట్స్ పాలసీ తీసుకురానున్నట్లు తెలిపారు. 2018-23 ఏపీ టెక్స్ టైల్, అపెరల్ మరియు గార్మెంట్స్ పాలసీని గతంలో చంద్రబాబునాయుడు ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఆ తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం ఆ పాలసీని పక్కనపడేయడంతో, టెక్స్ టైల్ రంగంలోని నూతన పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయన్నారు. దీనివల్ల ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం చూపడమేకాకుండా ఉపాధి కల్పనలోనూ ఆ ప్రభావం పడిందన్నారు. ప్రస్తుత చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా వ్యవహరిస్తోందన్నారు. దీనిలో భాగంగానే టెక్స్ టైల్ రంగంలో పరిశ్రమల ఏర్పాటుకు నూతన పాలసీని తీసుకురానున్నట్లు మంత్రి సవిత తెలిపారు. 2018-23 పాలసీని మరింత మెరుగులుదిద్ది నూతన పాలసీని తీసుకురానున్నామన్నారు. ఇందుకోసమే పెట్టుబడుదారులతో ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో ఇచ్చే సలహాలు సూచనలను నూతన పాలసీలో అమలుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో టైక్స్ టైల్ రంగంలో ఉన్న పరిశ్రమల సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. దేశంలో సిల్క్ ఉత్పత్తిలో ఏపీ రెండో స్థానంలో, కాటన్ ఉత్పత్తిలో ఆరో స్థానంలో,



జనపనార ఉత్పత్తిలో ఏడో స్థానంలో ఉందని మంత్రి సవిత వెల్లడించారు. రాష్ట్రంలో 9 టెక్స్ టైల్, అపెరల్ పార్కులున్నాయన్నారు. వాటిలో ఆరు ప్రభుత్వ రంగంలో ఉండగా, మూడు ప్రైవేటు రంగంలో ఉన్నాయన్నారు. 146 మెగా టెక్స్ టైల్ ఇండస్ట్రీలు, 18,500 యూనిట్లు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 15 టెక్నికల్ టెక్స్ టైల్ కంపెనీల్లో జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు, మూడు ఇండస్ట్రీస్ కారిడార్లు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అగ్రో టెక్స్ టైల్, జియో టెక్స్ టైల్, మొబైల్ టెక్స్ టైల్ కు అవకాశాలున్నాయన్నారు. రాష్ట్రంలో ఈ అవకాశాలను వినియోగించుకొని రాష్ట్రంలో టెక్స్ టైల్ మరియు అపెరల్ పార్కుల్లో పెట్టుబడులు పెట్టాలని మంత్రి సవిత ఆహ్వానం పలికారు. టెక్స్ టైల్ రంగంలో పెట్టుబడులకు చంద్రబాబు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, టెక్స్ టైల్ పరిశ్రమలు, అనుబంధ పరిశ్రమలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పెట్టుబడులతో పాటు ఉపాధి అవకాశాలు పెంచడమే తమ ప్రభుత్వ నూతన పాలసీ లక్ష్యమన్న మంత్రి సవిత స్పష్టంచేశారు. అంతకు ముందు పలువురు స్టేక్ హోల్డర్లు తమ అనుభవాలను, ఆలోచనలతో పాటు పలు సూచనలు చేశారు. తమ సమస్యలను కూడా మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవిత స్పందిస్తూ, స్టేక్ హోల్డర్ల ఆలోచనలు, సూచనలు కొత్త పాలసీ రూపకల్పనలో పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఆయా సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# తక్షణం తప్పుకోవాలి





దొంగ చేతికి తాళాలివ్వడమెలాగో, అనుంగు మిత్రులకు దేశాన్ని దోచిపెట్టడమెలాగో కేంద్రంలోని మోడీ సర్కారుకు తెలిసినట్టు ఎవరికీ తెలీదేమో! అదానీ, అంబానీ లాంటి వారి అక్రమాలకు వత్తాసు పలుకుతూ కోట్లాదిమంది సాధారణ పెట్టుబడిదారులకు తీవ్ర నష్టం కలిగించడం దారుణం. అదానీ, సెబీ చీఫ్‌ల కుమ్మక్కుపై హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసి మూడు రోజులు దాటినా కేంద్రం కాని, సెబీని పర్యవేక్షించే ఆర్థిక మంత్రిత్వశాఖ కాని స్పందించలేదు. అవినీతిపరులను జైళ్లలో పెడతానని చెప్పే ప్రధాని ప్రతిపక్షాలు ఎంతగా నిలేస్తున్నా మూగనోము పట్టారు. మొత్తం వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసి నిజానిజాలు నిగ్గు తేల్చాలి. అదానీ కంపెనీలతో కుమ్మక్కైన సెబీ ఛైర్‌పర్సన్ మాధబి పురి బుచ్ తక్షణమే రాజీనామా చేయాలి. స్టాక్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ కంపెనీ హిండెన్‌బర్గ్ ఏడాది క్రితం ఇచ్చిన నివేదిక అదానీ షేర్ల విలువను అసాధారణంగా పెంచడం ద్వారా సాగించిన లక్షల కోట్ల దోపిడీని బయట పెడితే తాజా నివేదిక వాటిని నియంత్రించాల్సిన సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) ఛైర్‌పర్సన్ మాధబి బుచ్ కంపెనీలకు అదానీ కంపెనీతో ఉన్న అక్రమ లావాదేవీలను కళ్లకు గట్టింది. అదానీ కంపెనీల అక్రమాల వల్ల లక్షలమంది మదుపరులు రోడ్డునపడినా కేంద్రానికి గాని, సెబీకి గాని చీమ కుట్టినట్టయినా లేదు. అరోగా తదితర కంపెనీల ద్వారా అదానీ కంపెనీలతో లావాదేవీలు జరిపినట్టు సెబీ చీఫ్ అంగీకరించారు కూడా! అంతేకాదు తనను 2017లో ఆ స్థానంలో కూర్చోబెట్టిన అదానీకి అడుగడుగునా వత్తాసు పలుకుతూ సెబీ స్వతంత్రతను పాతాళానికి పాతేశారు. అదానీ గ్రూపు వాటాల విలువ హఠాత్తుగా ఎందుకు పెరిగిపోయాయో పరిగణనలోకి తీసుకోకుండా, షార్ట్ సెల్లింగ్ కార్యకలాపాలపైనే గత ఏడాది ఆరోపణల తరువాత దర్యాప్తు జరిపించారు. తాజా ఆరోపణల తర్వాత కూడా స్పందన అదేవిధంగా ఉంది. పరస్పర ప్రయోజనాలు కలిగిన అంశాల్లో ఆమె తనను తాను కాపాడుకుంది అని మాత్రమే సెబీ పేర్కొంది. దీనిపై ఏవిధమైన స్పష్టతా సెబీ ఇవ్వలేదు. గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీకి సంబంధమున్న మారిషస్ ఫండ్‌లో మాధబి, ఆమె భర్త పెట్టుబడులుపై నేటికీ విచారణ జరుగుతున్నా వివరాలు మాత్రం బయటకు రాలేదు. గౌతమ్ అదానీతో రెండుసార్లు సమావేశమైనా సుప్రీంకోర్టుకు గాని, అది నియమించిన నిపుణుల కమిటీకి గాని వివరాలివ్వలేదు. సెబీ అంతగా సాగిలపడటానికి అసలు కారణం మోడీ నేతృత్వంలోని ప్రభుత్వానికి, అదానీకి వున్న బంధమే అనేది అందరికీ తెలిసిందే! గత ఏడాది పార్లమెంట్‌ను స్తంభింపజేసినా.. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేసేందుకు కేంద్రం ససేమిరా అంది. 1982 నాటికి ఒక శాతం శత కోటీశ్వరుల వద్ద ఆరు శాతం సంపద పోగుపడితే, నేడు 22.6 శాతానికి పెరిగిపోయింది. ఈ అసమానతలను తగ్గించకపోగా అనుంగు మిత్రులకు లక్షల కోట్ల ప్రజల సంపద దోచిపెట్టడం క్షంతవ్యం కాదు! విదేశీ కంపెనీలతో ప్రతిపక్షాలు కుమ్మక్కై పెట్టుబడులను అడ్డుకుంటున్నాయని, ఆర్థిక అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని కేంద్రంతోపాటు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న వాదనలు తాడిచెట్టు ఎందుకెక్కావంటే దూడకు గడ్డికోయడానికి అన్నట్టున్నాయి! తాజా కుంభకోణాల వల్ల లక్షలాదిమంది భారతీయ మదుపరులు రోడ్డున పడితే వారికి ఎవరు భద్రత కల్పిస్తారు? అదానీనా? సెబీనా? ప్రధాని మోడీనా? ఎన్నికల ఫలితాల తరువాత స్టాక్ మార్కెట్ ఆకాశానికెళ్తుందంటూ వ్యాఖ్యలు చేసి తీవ్రంగా నష్టపోయేలా చేసిన ప్రధాని ఇప్పటికైనా తన అనుంగు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం సాధారణ మదుపరులను బలి చేయడం మానుకోవాలి. మాధబి పురి బుచ్‌పై ఆధారాలతో సహా ఆరోపణలు చేసినందున, దీనిపై తగు దర్యాప్తు జరిగేంతవరకు సెబీ ఛైర్‌పర్సన్ పదవి నుంచి ఆమె తప్పుకోవాలి. అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్‌లో అవకతవకలకు, మనీ లాండరింగ్‌కు సంబంధించిన మొత్తం వ్యవహారంపై దర్యాప్తునకు జాయింట్ పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలి. ప్రపంచ వ్యాప్తంగా మన దేశంలో షేర్‌మార్కెట్ విశ్వసనీయతకు విఘాతం కలిగించే డొల్ల కంపెనీలపై నిగ్గుతేల్చాలి.

# వయనాడ్ విలయానికి కారకులు ఎవరు



ఆ బాధ్యత నా జీవితంలో మహా కఠినమైన పని. పశ్చిమ కనుమలపై మాధవ్ గాడ్గిల్ కమిటీ సిఫారసులను సమీక్షించేందుకు గత ప్రభుత్వం నియమించిన కె. కస్తూరి రంగన్ కమిటీలో ఒక సభ్యురాలుగా ఉండడం గురించి నేను ప్రస్తావిస్తున్నాను. పశ్చిమ కనుమలను విధ్వంసం నుంచి పరిరక్షించే చర్యల పట్ల ఎందుకు అంత తీవ్ర వ్యతిరేకత ఎదురవుతుందో మనం చర్చించాల్సిన అవసరమున్నది. ఇటీవల 400మందిని బలిగొన్న వయనాడ్ విపత్తు లాంటి ఉపద్రవాలను చవిచూస్తున్నా పశ్చిమ కనుమల ప్రాంతాల ప్రజలు తమ ప్రాంత పర్యావరణ వ్యవస్థలను కాపాడుకోవడంపై మెరుగైన అవగాహనతో కూడిన శ్రద్ధాసక్తులను ఎందుకు చూపించడం లేదనేది నన్ను బాగా కలవరపెడుతోంది. సరే, కస్తూరి రంగన్ కమిటీ సభ్యురాలుగా నేను ఎదుర్కొన్న సందిగ్ధావస్థ గురించి తొలుత వివరిస్తాను. కస్తూరి రంగన్ కమిటీ, పౌర సమాజం వాగ్వ్యవహారంలో చెప్పాలంటే, మాధవ్ గాడ్గిల్ కమిటీ కీలక సిఫారసులను అస్పష్టం చేసి బలహీనపరిచేందుకు ఏర్పాటు చేసిన కమిటీ. కమిటీ మొదటి సమావేశం జరగకముందే ఏదో తప్పు చేశామనే భావన మాకు కలిగింది. ఆరు రాష్ట్రాలలో విస్తరించి ఉన్న పశ్చిమ కనుమల ప్రాంతాన్ని సున్నిత పర్యావరణ ప్రాంతం (ఎకొలాజికల్లీ సెన్సిటివ్ ఏరియా)గా ప్రకటించాలని మాధవ్ గాడ్గిల్ నివేదిక స్పష్టంగా సిఫారసు చేసింది. అయితే ఈ సిఫారసు ఆ ఆరు రాష్ట్రాలలో ఏ ఒక్కదానికీ ఆమోదయోగ్యం కాలేదు. గాడ్గిల్ నివేదికను తిరస్కరించాయి. కనుక కస్తూరి రంగన్ కమిటీ సభ్యురాలుగా నా విధి నిర్వహణ చాలా జటిలమైనదని నాకు బాగా తెలుసు. పశ్చిమ కనుమలను శీఘ్రగతిన పరిరక్షించేందుకు దోహదం చేసే పరిష్కారాన్ని కనుగొనడం ఎలా పశ్చిమ కనుమలలో 1,37,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం (80 శాతం)ను సున్నిత పర్యావరణ ప్రాంతంగా ప్రకటించాలని మాధవ్ గాడ్గిల్ కమిటీ సిఫారసు చేసింది. ఈ రక్షిత సున్నిత పర్యావరణ ప్రాంతాన్ని మూడు భాగాలుగా విభజించి ప్రతి ప్రాంతంలోను అనుమతించదగిన కార్యకలాపాల వివరాలను విపులంగా సమకూర్చింది. ఇదిగో ఈ సిఫారసే తోటల ప్రాంతాలు, వ్యవసాయ భూములు ప్రభుత్వ నియంత్రణకు లోనవుతాయేమోననే భయాలు, సంకోచాలను సృష్టించడానికి దారి తీసింది. అయితే ఆ సిఫారసు చేయడంలో మాధవ్ గాడ్గిల్ ఉద్దేశం అది కాదని నేను ఘంటాపథంగా చెప్పుతున్నాను. గాడ్గిల్ నాకు బాగా తెలుసు. పర్యావరణ, ప్రజల జీవనోపాధుల రక్షణకు అంకితభావంతో కృషి చేసిన పర్యావరణవేత్త. సామాజిక సమూహాల హక్కులను సంరక్షించాలని ఆయన సదా వాదించేవారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజలు సంపూర్ణ భాగస్వాములు కావాలనేది ఆయన ఆకాంక్ష. గాడ్గిల్ నివేదికకు ఆయన ఆకాంక్షకు విరుద్ధమైన భాష్యాలు చెప్పడం చాలా విచారకరమైన విషయం. ఎందుకలా జరిగింది? పశ్చిమ కనుమల ప్రాంతాలలో విధ్వంసకరమైన 'అభివృద్ధి' కార్యకలాపాలకు కారకులు, రాజకీయ ప్రాబల్యమున్న శక్తిమంతమైన స్వార్థపరశక్తులే అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఆరు రాష్ట్రాల ప్రభుత్వాల ప్రతినిధులు, ఇతరులతో చర్చలు జరిపిన అనంతరం కస్తూరి రంగన్ కమిటీ తన సిఫారసులు రూపొందించింది. 2013లో పర్యావరణ పరిరక్షణ చట్టంలోని 5వ సెక్షన్ కింద వాటిని జారీ చేశారు. నోటిఫై అయిన సిఫారసులు మాధవ్ గాడ్గిల్ కమిటీ నివేదికకు రెండు మార్పులు చేశాయి. మొదటిది- పశ్చిమ కనుమలలోని సున్నిత పర్యావరణ ప్రాంతాన్ని 59,940 చదరపు కిలోమీటర్లకు కుదించింది. ఉపగ్రహాల ద్వారా తీసిన ఫోటోల ఆధారంగా పశ్చిమ కనుమలలో 60 శాతం తోటలు, వ్యవసాయ భూములు, మానవ ఆవాస ప్రదేశాలుగా ఉన్నాయని నిర్ధారించారు. వీటిని సాంస్కృతిక భూ దృశ్యం (కల్చరల్ ల్యాండ్ స్కేప్ - ప్రకృతి, మానవ చర్యలు రెండిటితో తీర్చిదిద్దబడిన ప్రాంతం)గా వర్గీకరించారు. సదరు భూములను ఉపయోగించుకుంటున్న తీరుతెన్నులను వెనక్కి అంటే పూర్వపు పరిస్థితికి మళ్లించలేము. కనుక మిగిలిన సహజ భూ దృశ్యం (నేచురల్ ల్యాండ్ స్కేప్)ను పరిరక్షించుకోవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ఈ సహజావరణంలో 20 శాతానికి పైగా పరిరక్షిత అడవులు, గ్రామాలు ఉన్నాయి. పర్యావరణ పరిరక్షణ చట్టం ఆ పరిరక్షిత గ్రామాల జాబితాను కూడా పేర్కొంది. పశ్చిమ కనుమలలో అనుమతిస్తున్న, అనుమంతించని కార్యకలాపాల సమగ్ర జాబితాను జారీ చేయకుండా విధ్వంసకర కార్యకలాపాలను చాలవరకు నిషేధించాలని కస్తూరి రంగన్ కమిటీ సిఫారసు చేసింది. దీని ప్రకారం ఇసుక తవ్వకాలతో సహా సకల మైనింగ్ కార్యకలాపాలు నిషిద్ధమయ్యాయి. అలాగే థర్మల్ విద్యుత్కేంద్రాలతో సహా సకల కాలుష్యకారక పరిశ్రమలు, భారీ స్థాయిలో భవన నిర్మాణ, ప్రాజెక్టులు, కొత్త టౌన్‌షిప్ ప్రాజెక్టులు మొదలైనవన్నీ నిషిద్ధమయ్యాయి. కస్తూరి రంగన్ కమిటీ సిఫారసులపై 2013లో జారీ అయిన నోటిఫికేషన్ ఇప్పటికీ అమలులో ఉన్నది. దానికింద పరిరక్షిత పశ్చిమ కనుమలలో నిషిద్ధ కార్యకలాపాలకు పర్యావరణ అనుమతులు ఇవ్వడం లేదు. అయితే ఈ విషయంలో ఒక కీలకమార్పు చోటుచేసుకున్నది. అది కేరళ రాష్ట్ర సంబంధితమైనది. కస్తూరి రంగన్ సిఫారసుల నోటిఫికేషన్‌పై కేరళ ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. రక్షిత ప్రాంతాలలో మార్పులు చేయాలని కోరింది. కస్తూరి రంగన్ కమిటీ పేర్కొన్న నేచరల్ ల్యాండ్ స్కేప్‌లోని గ్రామాలను మొత్తంగా పరిరక్షిత ప్రదేశాలుగా వర్గీకరించకూడదని కేరళ ప్రభుత్వం వాదించింది. అందుకు బదులుగా గ్రామ సరిహద్దుల పరిధిలో ఒక ప్రాంతాన్ని పరిరక్షితమైనదిగా, మరొక ప్రాంతాన్ని పరిరక్షితం కానిదిగా పరిగణించాలని కేరళ సూచించింది. ఈ విధంగా కస్తూరి రంగన్ కమిటీ జాబితాలో ఉన్న గ్రామాలలో సున్నిత పర్యావరణ ప్రాంతం ఉంటుంది. ఆ ప్రాంతంలో మైనింగ్ కార్యకలాపాలను అనుమతించాలి. కేరళ ప్రభుత్వ సూచనను ఆమోదిస్తూ 2013లో జారీ చేసిన నోటిఫికేషన్‌కు కేంద్రప్రభుత్వం 2018లో ఒక సవరణ చేసింది. కేరళ డిమాండ్ చేసిన విధంగా పరిరక్షిత పశ్చిమ కనుమలలోని 3,115 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని ఆ నోటిఫికేషన్ నుంచి మినహాయించింది. ఈ నేపథ్యంలో మనం రెండు ప్రధాన విషయాల గురించి మరింత విస్తృతంగా చర్చించవలసి ఉన్నది. ఒకటి- కస్తూరి రంగన్ కమిటీ సిపారసులలో కేరళ కోరిన సవరణే వయనాడ్ విషాదానికి దారితీసిందా? రెండు- వాతావరణ మార్పు తీవ్రస్థాయిలో చోటుచేసుకుంటున్న ఈ కాలంలో ఏ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ నమూనాకు ప్రజల మద్దతు ఖాయంగా లభిస్తుంది? మరింత స్పష్టంగా చెప్పాలంటే సున్నిత పర్యావరణ ప్రాంతాలలో అభివృద్ధి నమూనాను ఎలా రూపొందించుకోవాలి?

## తెలంగాణ సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తాం




హైదరాబాద్: తాము మరో నాలుగేళ్ల తర్వాత అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలోకి వచ్చాక తెలంగాణకు చెందిన ప్రముఖుల పేర్లను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రముఖ ప్రాంతాలకు పెడుతామని కేటీఆర్ సోమవారం నాడు వ్యాఖ్యానించారు. "ఈరోజు సచివాలయం ముందు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని నెలకొల్పడం ద్వారా వందలాది మందిని చంపిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రాష్ట్ర అహంకారం, అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తోంది. నిస్సందేహంగా బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుంది" అని కేటీఆర్ అన్నారు. "నాలుగేళ్ల తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సచివాలయం ముందు ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగిస్తాం. తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయం ముందు ఉంచుతాం" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణకు కాంగ్రెస్ తీవ్ర అన్యాయం చేసిందని, హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు కూడా బీఆర్ఎస్ పేరు మారుస్తుందని, తెలంగాణకు చెందిన ప్రముఖుడి పేరును దీనికి పెడతామని కేటీఆర్ అన్నారు. 'దేశంలోని చాలా ముఖ్యమైన ప్రదేశాలు నిర్దిష్ట రాష్ట్రానికి చెందిన ప్రముఖ వ్యక్తుల పేర్లను కలిగి ఉంటాయి కాబట్టి. ముంబైలో ఛత్రపతి శివాజీ, బెంగళూరులో కెంపేగౌడ ఉన్నట్లు. హైదరాబాద్‌లో స్మారక చిహ్నాలు, సంస్థలకు రాజీవ్‌గాంధీ పేరు పెట్టారు" అని సిరిసిల్ల ఎమ్మెల్యే అన్నారు. సచివాలయంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు కాంగ్రెస్ చేస్తున్న చర్యను "చౌక" అని పేర్కొన్న కేటీఆర్, ఇకపై ఈ పేర్లన్నింటినీ బిఆర్ఎస్ "పెంచబోదని" అన్నారు. కాంగ్రెస్ చీప్ ట్రిక్స్‌ను నాలుగేళ్లలో తిప్పికొడతామన్నారు. ప్రస్తుతం సచివాలయం నుంచి విగ్రహాన్ని తొలగించాలని తెలంగాణ ప్రజల తరపున తాను కాంగ్రెస్‌ను డిమాండ్ చేస్తున్నాను.ం

## కలుషితాహారం తిని విద్యార్థులు మృతి..
# వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి



**అమరావతి,:** అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో కలుషితాహారం తినడం వల్ల విద్యార్థులు మరణించిన ఘటనపై వైయస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రభుత్వ నిర్లక్ష్యం చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు. సరైన పర్యవేక్షణ కొరవడిందనడానికి ఈ ఘటన ఉదాహరణగా నిలుస్తుందన్నారు. చికిత్స పొందుతున్న ఇతర విద్యార్థులకు మంచి వైద్య సదుపాయాలను అందించాలని, మరణించిన విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలు, బురద జల్లుడు కార్యక్రమాలు ఇకనైనా మాని వ్యవస్థలపై దృష్టి పెట్టాలని, ఇలాంటి ఘటనలు పురావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికారు. కైలాసపట్నంలోని ఓ అనాథాశ్రమంలో కలుషిత ఆహారం తిని పలువురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలలో మొత్తం 86 మంది విద్యార్థులు ఉండగా.. వారిలో 27 మంది నిన్న ఉదయం అనారోగ్యానికి గురయ్యారు. వారికి వాంతులు, విరేచనాలు కావడంతో సిబ్బంది హూటాహూటిన స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఇక, తీవ్ర అస్వస్థతకు గురైన స్టూడెంట్స్ లో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు వెల్లడించారు. కాగా, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో నలుగురు మరణించగా.. మరో నలుగురు పరిస్థితి విషమంగా ఉంది. ఈ విషయం అధికారుల దృష్టికి వెళ్లడంతో.. డిప్యూటీ డీఈఓ ఎంక్వైరీకి ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరగడంతోనే విద్యార్థులు అనారోగ్యం బారిన పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నలుగురు విద్యార్థుల మృతితో.. కైలాసపట్నంలో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## పారిశ్రామిక వేత్తలకు చంద్రబాబు కీలక హామీ..!!



**అమరావతి,:** ఏపీలో పరిశ్రమలకు పూర్తి అనుకూల వాతావరణం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ప్రభుత్వం పూర్తిగా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. అత్యుత్తమ పారిశ్రామిక విధానం అందుబాటులో కి తీసుకొస్తున్నామని చెప్పారు.అమరావతితో త్వరలో ఇంటింటికి గ్యాస్ తో పాటుగా ఏసీ కూడా అందిస్తామని చెప్పుకొచ్చారు. శ్రీసిటీలో రానున్న రోజుల్లో మరిన్నికొత్త పరిశ్రమలు ప్రారంభం అవుతాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేసారు. సీఎం చంద్రబాబు తిరుపతి జిల్లా శ్రీసిటీలో పలు ప్రాజెక్టులను ప్రారంభించారు.మొత్తం 15 సంస్థల కార్యకలాపాలను ఆయన ప్రారంభించిన ఆయన మరో ఏడు సంస్థల కార్యాలయాలకు శంకుస్థాపన చేశారు. ఇక, పలు సంస్థలను చెందిన ప్రతినిధులతో సమావేశమయ్యారు. దక్షిణ కొరియాకు చెందిన ఎల్‌జికెమ్, ఇజ్రాయిల్‌కు చెందిన నియోలింక్, జపాన్‌కు చెందిన నైడిక్, ఓజెఐ ఇండియా ప్యాకేజ్, జర్మనీకి చెందిన బెల్ పరిశ్రమలతో పాటు భారతదేశానికి చెందిన అడ్మైర్, ఆటోడేటా, బాంబేకోటెడ్ స్పెషల్ స్టీల్స్, ఈప్యాక్, ఇఎస్ఎస్‌కెఏవై, ఎవర్‌షైన్, జేజీఐ, త్రినాత్, జెన్‌లెనిన్ సంస్థల కార్యాకలాపాలకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. రూ. 900 కోట్ల రూపాయల పెట్టుబడులతో ఏర్పాటైన ఈ సంస్థల ద్వారా 2 వేల 740 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయని చంద్రబాబు ప్రకటివంచారు. చైనాకు చెందిన ఎన్‌జీసీ, బెల్జియంకు చెందిన వెర్మేరియన్, జపాన్‌కు చెందిన ఏజీ ఆండ్ పీ పరిశ్రమలకు శంకుస్థాపన చేశారు. ఇదే సందర్భంగా జపాన్‌కు చెందిన రెండు పరిశ్రమలు, యూఏఇ, సింగపూర్‌లతో పాటు భారతదేశానికి చెందిన ఒక్కో పరిశ్రమ ఏర్పాటుపై ఒప్పందాలు చేసుకున్నారు. వాటి పెట్టుబడుల విలువ 1,213కోట్ల రూపాయలుగా ప్రభుత్వం ప్రకటించింది. పెట్టుబడుల ఆకర్షణకు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను సీఎం వివరించారు.

## రూ.500 బోనస్ పై మంత్రి జూపల్లి కీలక ప్రకటన




రూ.500 బోనస్ పై మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక ప్రకటన చేశారు. ఈ సీజన్ లోనే సన్నాలకు బోనస్ ఇవ్వబోతున్నట్లు ప్రకటించారు. సోమవారం మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం ఇచ్చామని అన్నారు. గతంలో పదేళ్ల పాటు ప్రకృతి విపత్తు వల్ల నష్టపోయిన రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వం పరిహారం ఇవ్వలేదని గుర్తుచేశారు. తమ ప్రభుత్వంలో కొనుగోలు చేసిన ధాన్యానికి రైతుల ఖాతాల్లో రెండు రోజుల్లోనే డబ్బులు వేశామని తెలిపారు. అధికారంలో పదేళ్ల పాటు ఉన్నా. ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని తెలిపారు. గతంలో రుణమాఫీపై బీఆర్ఎస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పిందని మండిపడ్డారు. లోక్సభ ఎన్నికలు పూర్తి అయ్యాక.. జులై రెండో వారంలోనే రుణమాఫీ ప్రక్రియ మొదలు పెట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో వేగంగా రుణమాఫీ పక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. తెలంగాణలో జరిగిన విధంగా దేశంలో ఇంతవరకు ఎక్కడా రుణమాఫీ జరుగలేదని అన్నారు. 2014 తర్వాత బీజేపీ ఎప్పుడూ రుణమాఫీ గురించి మాట్లాడలేదని విమర్శించారు.

# దేవుణ్ణి చూసిన వాడు



మానవత్వంలో దేవుడిని చూసినవాడు.

'వానలో కలిసిన చీకటి ఆకాశం నుంచి నల్లటి విషంలా కారుతోంది' అని మొదలవుతుంది తిలక్ 'దేవుణ్ణి చూసిన వాడు' కథ. ఆ రాత్రి వానలో ఉలిక్కిపడి లేచిన గవరయ్యకు పెరటి వసారాలో ఏదో మూలుగు. ఏమిటది? లాంతరు తీసుకుని బయటకి వచ్చాడు. హోరుగాలి... భీకర వర్షం... మూలుగుతూ పడి ఉన్న ప్రాణి. లాంతరు ఎత్తి చూసి దిమ్మెరపోయాడు. భార్య. తనను వదిలిపెట్టి వెళ్లిన భార్య. 'గవరయ్య భార్య లేచిపోయిందట' అని ఊరంతా గేలి చేయడానికి కారణమైన స్త్రీ. మోసపోయి, నిండు గర్భంతో, నొప్పులు పడుతూ, మొహం చెల్లక వసారాలో పడి ఉంది. దూరంగా మెరుపు మెరిసింది. చెవులు చిల్లులుపడేలా పిడుగు. కాన్పు జరిగిపోయింది. కేర్‌మని- చేతుల్లోకి తీసుకోగానే సముదాయింపు పొందిన ఆ పసికూన గవరయ్యతో బంధమేసింది. క్షణం ఆలోచించలేదు అతడు. ఆమెను, ఆమె కన్న తనది కాని బిడ్డను లోపలికి తీసుకెళ్లాడు. మరుసటి రోజు ఊరిపెద్దలు 'లేచిపోయిందాన్ని ఏలుకుంటావా' అని వస్తే గవరయ్య ఏం చేశాడు? కత్తి పట్టుకు వచ్చి 'అడ్డు పడినవాళ్లను అడ్డంగా నరుకుతాను' అన్నాడు. అతడు మనిషి. దేవుడు.

మధురాంతకం రాజారాం 'కొండారెడ్డి కూతురు' అనే కథ రాశారు. ఫ్యాక్షనిస్టు కొండారెడ్డి కూతురు ప్రేమ వివాహం చేసుకుంది. పారిపోయి బతుకుతోంది. చాన్నాళ్ల తర్వాత ఊరి మనుషులు చూడటానికి వచ్చారు. తన మనుషులు. తన తండ్రి దగ్గర పని చేసే మనుషులు. కొండారెడ్డి కూతురు ఎంతో సంతోషపడింది. మర్యాదలు చేసింది. వారి చేసంచుల్లో చాటుగా ఉన్న ఆయుధాలు చూసి అంతలోనే నిశ్చేష్టురాలైంది. తనను, భర్తను చంపుతారన్నమాట. తండ్రి పంపించాడన్న మాట. కాని ఇంటికి వచ్చిన అతిథులను అవమానించవచ్చా? వారి కోసం ఏమిటేమిటో వండింది. కొసరి కొసరి వడ్డించింది. ఊరి ముచ్చట్లు అడిగి చెప్పించుకుంది. ఆ రాత్రి తనకు ఆఖరు రాత్రి. హాలులో కుర్చీ వేసుకుని భర్త గదికి కాపలా కూర్చుంది. వాళ్లు వస్తారు. తనని చంపుతారు. కొండారెడ్డికి పుట్టినందుకు తాను చస్తుంది. కాని భర్తను చంపడానికి వీల్లేదంటుంది. వాళ్లు వచ్చారు. నీడల్లా నిలబడ్డారు. చంపుతారనుకుంటే కాళ్ల మీద పడ్డారు. 'అమ్మా మేమెందుకొచ్చామో తెలిసీ అన్నం పెట్టావు. చెడ్డ పనులు చేసే రోజు మీ అమ్మ ముఖం చూడకుండా తప్పుకునేవాళ్లం. చూస్తే చేయలేమని. ఇవాళ నీ ముఖం చూస్తూ నిన్నెలా చంపుతా మమ్మా'... ఏడుస్తూ కాళ్లు కడుగుతున్నారు. ఆమె మనిషే. దేవత కాకపోవచ్చు. కాని మానవీయత ఉన్న మనిషి వదనంలో దైవత్వం ఉంటుంది. 'మనందరం దేవుళ్లమే' అంటాడు 'సత్యమే శివం'లో కమలహాసన్. 'సృష్టి విలయం రెండూ మన చేతుల్లోనే' అంటాడు 'సెపియెన్స్' పుస్తక రచయిత హరారి. 'నేటి మనిషి రెండు విషయాల వల్ల మనిషి గుణాన్ని కోల్పోయే ప్రమాదంలో పడ్డాడు. ఒకటి ప్రకృతి విధ్వంసం- రెండు సాంకేతికతను పెంచి తాను మరుగుజ్జుగా మారడం' అంటాడు హరారి. ప్రకృతికి ఎడంగా జరిగే కొద్దీ, పరిసరాల్లో సిమెంటు పెరిగే కొద్దీ, నాలుగు గోడల నుంచి నాలుగు గోడలకు అతని దినచర్య మారేకొద్దీ సహజమైన మానవ స్పందనలు మొద్దుబారక తప్పదు. పెట్ డాగ్స్ సమక్షంలో అతడు పొందగలుగుతున్నది కొద్దిగా ఓదార్పే. పల్లెలో ప్రకృతిలో ఉన్నప్పుడు గొడ్డూ గోదా, మేకా ఉడుతా, కాకీ పిచుకా అన్నీ అతని స్పందనలను సజీవంగా ఉంచేవి. 'ఎలా ఉన్నావు?' నుంచి 'ఎంత సంపాదిస్తున్నావు?'ను దాటి 'ఏం కొన్నావు?'కు వచ్చేసరికి అతనిలో మొదలైంది పతనం. 'లాభం' అనే మాట కనిపించని దారాలతో ఆడించే మాయావి. మనిషిని ఎంత ఓడిస్తే లాభం అంత గెలుస్తుంది. అంతేకాదు 'మనిషి మీద నమ్మకం పోయింది' అనే మాటను పుట్టించడం లాభాపేక్ష గల పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రాథమిక అవసరం. మనిషి మీద నమ్మకం పోయేలా... వాణ్ణి అది వస్తుగత, స్వార్థపరమైన, సంపద లాలసలో కూరుకుపోయేలా చేస్తుంది. లాభపడాలంటే, సుఖపడాలంటే చేయవలసింది మానవత్వాన్ని త్యాగం చేయడమే. అది పోగానే వాడు కుటుంబంతో, స్నేహితులతో, సమాజంతో, ప్రకృతితో, మానవాళితో ఎంత దారుణంగా అయినా వ్యవహరించవచ్చు. 'మనిషి మీద నమ్మకం పోయేలా' చేస్తే పెట్టుబడిదారీ వ్యవస్థకు మరో లాభం ఏమిటంటే... ఏ మనిషీ మరో మనిషితో కలవడు. సమూహంగా మారడు. తిరుగుబాటు చేయడు. నలుగురు బాగుపడి కోట్ల మంది మలమలమాడే వ్యవస్థకు ధోకా రానివ్వడు. అందుకే పెట్టుబడిదారీ వ్యవస్థ 'యుద్ధం' అనే ముద్దుబిడ్డను పదేపదే కంటూ ఉంటుంది. యుద్ధం మానవత్వానికి అతి పెద్ద విరుగుడు. అయితే మనిషి ఇలాగే ఉంటాడా? ఏ రచయితో అన్నట్టు 'రగిలిస్తే రాజుకునే మహాఅగ్ని మానవత్వం'. కోల్‌కతా నిరసనల్లో ఇవాళ అదే చూస్తున్నాం. యుగాలుగా... చితి పెట్టిన ప్రతిసారీ బూడిద నుంచి మానవత్వం తిరిగి జనిస్తూనే ఉంది. కాకుంటే అందుకు కావల్సిన రెక్కలు సాహిత్యమే ఇస్తుందని గ్రహించాలి. తల్లిదండ్రులూ..! మీ పిల్లల్ని ఇంజనీర్లు, డాక్టర్లు, కలెక్టర్లు తప్పకుండా చేయండి. కాని నాలుగు మంచి పుస్తకాలు చదివించి మొదట మనిషిని చేయండి. ఏ విటమిన్ లేమికి ఏం తినాలి సరే... మానవత్వ లేమి ఉందేమో కనిపెట్టి విరుగుడుగా ఒక పుస్తకం చేతిలో పెట్టండి. ఎక్కడ పుస్తకాలు ఉంటాయో అక్కడ మానవత్వపు ఆవరణం ఏర్పడుతుంది. అదే దేవుడు తిరుగాడే తావు. ప్రపంచ మానవత్వ దినోత్సవ శుభాకాంక్షలు.

# సంపద పెంచటం ఎలా...



డెబ్బయ్యో దశకం తొలినాళ్లలో మన గరిష్ట ఆదాయ పన్ను రేటు 97.75%. రూ.2,00,000 వార్షిక ఆదాయం దాటినవారంతా అంత పన్నూ (85% ఆదాయ పన్ను, 15% పన్నుపై సర్ ఛార్జి) చెల్లించాల్సి వచ్చేది. 1985 వరకు మనకు వారసత్వ పన్ను ఉండేది. 2015 వరకు సంపద పన్ను ఉంది. ఈ రెండు పన్నుల ఆదాయం అంతంతమాత్రం కాగా, వాటి వసూలు ఖర్చు మాత్రం ఆదాయాన్ని మించి పోయేది! దీంతోపాటు, అధిక పన్నుల జమానా అధికారులకు అక్రమార్జన అవకాశమైంది. ఆదాయాన్ని దాచిపెట్టి లాభపడటానికి, నల్లడబ్బు ఆర్థిక వ్యవస్థకి దారితీసింది. తమ శ్రమకు, నైపుణ్యానికి తగ్గ ఫలితాల్ని ఒక వ్యక్తి అనుభవించలేకపోతే కష్టపడటానికి ప్రోత్సాహకం ఉండదు. వ్యవస్థాపక చొరవ ఆవిరైపోతుంది. పని చేసే ఆసక్తి అంతరించిపోతుంది. కొత్త పెట్టుబడులు, ఆవిష్కరణలు, అభివృద్ధి మందగిస్తాయి. పేదరికం కొనసాగుతుంటుంది. ఆదాయాన్ని, సంపదను ఎలా దాచిపెట్టాలి, ఆస్తుల్ని తర్వాతి తరానికి అనధికారికంగా ఎలా బదిలీ చేయాలి లాంటి అంశాల మీద శక్తియుక్తుల్ని అనుత్పాదకంగా వెచ్చించటం ఎక్కువవుతుంది. ఒక విజయవంతమైన ఎంటర్‌ప్రెన్యూరో, ఆవిష్కర్తో, సంపద సృష్టికర్తో అలాంటి తిరోగమన ధోరణుల్ని భరించాల్సిన అవసరం ఈవేళ లేదు. వ్యాపారానికి ఎక్కడ ఎక్కువ సానుకూలతలుంటే అక్కడికి తరలిపోతారు. వారిని ఏదీ ఆపలేదు. కాబట్టి వారసత్వ పన్నునో, సంపద పన్నునో, ఇష్టారాజ్యంగా అధిక పన్నులనో విధించటం వల్ల ఆదాయాలు రావు సరికదా, అభివృద్ధికి గండిపడుతుంది. వెనిజువెలా, ఉత్తర కొరియా, తూర్పు జర్మనీ, డెంగ్ జియావో పింగ్ ముందుకాలంనాటి చైనా, సోవియట్ యూనియన్, ఇంకా పలు దేశాలు సంపద పంపిణీ ప్రయోగాన్ని భారీస్థాయిలో చేశాయి. ఆర్థిక ఫలితాల్లో బలవంతపు సమానత్వాన్ని సాధించేందుకు ప్రయత్నించాయి. ఏం జరిగిందో చూశాం. 1991 నుండి ఈ మూడు దశాబ్దాలలో, భారత్‌లో దిగువనున్న 50 శాతం జనాభా ఆదాయాలు నాలుగు రెట్లు పెరిగాయి. అంతకుముందు కంటే ఎక్కువ ఆదాయాలు, మెరుగైన రహదారులు, విద్యుత్, మొబైల్ ఫోన్లు, టెలివిజన్, ఇంటర్‌నెట్, డిజిటల్ బదిలీలు ఎరగని కుటుంబం భారత్‌లో దాదాపు లేదు. కానీ నిజమైన పేదరికం ఇంకా కొనసాగుతోంది. కోట్ల మంది ఇప్పటికీ రెక్కాడితేగానీ డొక్కాడని స్థితిలో, రేపేంటి అనే అభద్రతలోనే ఉన్నారు. అటువంటి వాతావరణంలో, తాత్కాలిక వ్యక్తిగత పథకాలకు బలమైన ఆదరణ ఉంటుంది. అయితే సంక్షేమ చర్యలు ఆర్థికంగా ఆచరణసాధ్యంగా ఉండాలి. వచ్చే తరానికి ఆస్తుల్ని నిర్మించకుండా, తాత్కాలిక పథకాల కోసం ఎడాపెడా అప్పులు చేయలేం. సంక్షేమమే పరిపాలన కాకుండా, మౌలిక వసతులు, పెట్టుబడుల ప్రోత్సాహం, పోటీ, అధిక ఆర్థికాభివృద్ధిని జోడించాలి. అప్పుడు మాత్రమే పేదలకు శాశ్వత ప్రాతిపదికన ఆదాయాలు పెరుగుతాయి. పేదరికం తొలగుతుంది. అన్ని వర్గాల ప్రజల జీవన నాణ్యత మెరుగవుతుంది. కాబట్టి, అసలైన సవాలు "పంచటం ఎలా" కాదుబీ "పేదల ఉత్పాదకతను పెంచటం ఎలా, వారికి నిజమైన అవకాశాన్ని అందించటమెలా". పేదల్లో అత్యధికులు సంపద సృష్టిలో భాగమయ్యామని భావించనంత వరకూ, అభివృద్ధి నుంచి తమకు అర్థమయ్యే రీతిలో లాభం పొందనంత వరకూ, మన రాజకీయాలు అభివృద్ధికి వ్యతిరేకంగానే సాగుతుంటాయి. ప్రజల్లో ఎక్కువ శాతానికి ఎదిగే అవకాశాలు స్పష్టంగా అందుబాటులోకి వచ్చినప్పుడు మాత్రమే ఆర్థికాభివృద్ధికి మెజారిటీ ఓట్లు పడతాయి. కాబట్టి వచ్చే 10-15 సంవత్సరాలు మన ప్రజాస్వామ్యానికి, మన ఆర్థిక వ్యవస్థకి అత్యంత కీలకం. ఆర్థిక ప్రగతిని వేగవంతం చేయటానికి వీలైన ప్రతిదీ మనం చేయాలి. అభివృద్ధి ఒక్కటే సరిపోదు. ఇప్పటికీ చాలామంది జీవనప్రమాణాలని నిర్ణయించటంలో తలసరి ఆదాయం అత్యంత కీలకమైనది. అధిక అభివృద్ధిని కొనసాగించాలంటే, ఆర్థిక క్రమశిక్షణ, మౌలిక వసతులు, పెట్టుబడులకు ప్రోత్సాహం, నియంత్రణ అడ్డుగోడల తొలగింపు కోసం మనం తదేకంగా కృషి చేయాలి. అభివృద్ధిని వేగవంతం చేసేందుకు, అందులో పేదలకు మరింత సమాన భాగస్వామ్య అవకాశాలు అందించేందుకు నాలుగు కీలక విభాగాల మీద మనం దృష్టి సారించాలి. మొదటిది- ఉత్పత్తిలో కీలక పాత్ర వహించే భూమి, కార్మిక చట్టాల సంకెళ్లను తొలగించాలి. మరిన్ని పెట్టుబడులు ప్రవహించేలా, మరింత ఉపాధిని సృష్టించేలా చేయాలి. అభివృద్ధికి దన్నుగా నిలిచే కనీస స్థాయి చట్టబద్ధపాలన పరిస్థితుల్ని నెలకొల్పాలి. ఒప్పందాలు సరిగా అమలయ్యేలా చేయటం, వివాదాల్ని వేగంగా పరిష్కరించటం జరగాలి. రెండోది- మన ప్రజల ఉత్పాదకత, సంపాదనా సామర్థ్యాన్ని పెంచేందుకు జాతీయ స్థాయిలో విద్యారంగంలో ఓ బృహత్తర ప్రయత్నం కావాలి. పిల్లల నమోదు, మౌలిక వసతులు చాలవు, నాణ్యమైన పాఠశాల విద్యాప్రమాణాలు మన మంత్రం కావాలి. ప్రజలకు జేబుఖర్చు లేకుండా నాణ్యమైన ఆరోగ్యం, ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలో, ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో అందుబాటులో ఉండాలి. మూడోది- అభివృద్ధి, ఉపాధి అవకాశాలకు చోదక శక్తులయ్యే 3000 చిన్న పట్టణాల సహజ అభివృద్ధిని ప్రోత్సహించాలి. గ్రామాల మధ్య అటువంటి పట్టణీకరణ వల్ల తక్కువ నైపుణ్యాలున్న కోట్లాది మంది కార్మికులు ఎక్కడో దూరంగా ఉన్న పెద్ద నగరాలకు వలస పోవాల్సిన, దుర్భర పరిస్థితుల మధ్య బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన అవసరం లేకుండా ఉపాధి లభిస్తుంది. గ్రామీణ-పట్టణ ప్రాంతాల మధ్య అగాధం తొలగాలి, అనుసంధానం పెరగాలి. ప్రభుత్వాలు ఒక్కసారి మౌలిక వసతుల్ని నిర్మించి, పట్టణ ప్రణాళికను నిర్దేశిస్తే చాలు, ఇళ్ల నిర్మాణం, వాణిజ్యం, పరిశ్రమలు వంటివి ప్రైవేటు రంగం చూసుకుంటుంది. చివరిగా- రైతుకి, వినియోగదారునికి మధ్య అడుగడుగునా దళారులు లేకుండా మార్కెట్ గొలుసును కుదించాలి. రిటైల్ చెయిన్లు, పంట ఉత్పత్తుల నిల్వ, ప్రాసెసింగ్, కాంట్రాక్ట్ వ్యవసాయం, ఎగుమతులను ప్రోత్సహించటం ద్వారా వ్యవసాయాన్ని ఆధునీకరించాలి. సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహించటానికి, అభివృద్ధిని, ప్రగతిని కోరుకునే మెజారిటీని సృష్టించటానికి ఇవన్నీ అవసరం.

# ఈ ప్రశ్నకు బదులేది



వందే మాతర గీతం వరస మారుతున్నది/ తరం మారుతున్నది ఆ స్వరం మారుతున్నది/ పుల్లకు సుమిత ధ్రుమదళ వల్లికామ తల్లి కలకూ/ చిదిమి వేసినా వదలని చీడ అంటుకున్నది/ ముసి ముసి నవ్వుల మాటున విషం మరుగుతున్నది' అంటారు సినారె. వందేమాతం పల్లవించిన నేలపై ఆమె తల్లడిల్లుతున్నది. 'పంజాబు, సింధు, గుజరాత్ మహారాష్ట్రలతో కూడిన పశ్చిమ తీర ప్రాంతం, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, తుళు భాషలతో కూడిన ద్రావిడ ప్రాంతం, ఒరిస్సా మొదలైన రాష్ట్రాలతో కూడిన తూర్పు తీర ఉత్కళ ప్రాంతం, ఈశాన్య రాష్ట్రాలతో కూడిన బెంగాల్ ప్రాంతం, వింధ్య హిమాలయ పర్వతాలు, యమున గంగలు పై కంటే ఎగసే సముద్ర తరంగాలు- ఇవన్నీ తమరి శుభ నామమే తలుచుకుంటున్నాయి. తమరి శుభ ఆశిస్సులనే కోరుకుంటున్నాయి. తమరి విజయగాధనే పాడుకుంటున్నాయి. ఓ జనసమూహాల మనసుల అధినాయక మీకు జయము! ఓ భారత భాగ్య విధాత.. మీకు జయము' అని ఆసేతు హిమాచలము 'భారతదేశం నా మాతృభూమి, భారతీయులంతా నా సహోదరుల'ని పాడుకుంటున్న దేశంలో 77 ఏళ్ళ స్వాతంత్ర్యమా నాకు స్వేచ్ఛెక్కడీ అని దేశంలోని ప్రతి ఆడపడుచూ ప్రశ్నిస్తోంది. ఈ ప్రశ్న 'ఆడపిల్ల అర్ధరాత్రి ఒంటరిగా నడిచిన నాడే అసలైన స్వాతంత్ర్యం' అన్న గాంధీజీ ఆకాంక్షను సవాలు చేస్తోంది. గృహ బంధనాలను, పురుషాధిక్యతను ఛేదించుకొని ఇప్పుడిప్పుడే మహిళలు బయటి ప్రపంచంలోకి అడుగు పెడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల్లో తమ ప్రతిభా సామర్థ్యాలను చాటుకుంటున్నారు. అయితే, పనిచేసే చోట సాధారణ శ్రామికుల నుంచి ఉన్నతోద్యోగుల వరకూ ఎదురౌతున్న లైంగిక వేధింపులు సమాజాన్ని చీడ పురుగులా పట్టి పీడిస్తున్నాయి. మహిళలకు భద్రత కరువౌవుతోంది. బయటకు వెళ్లినవారు క్షేమంగా తిరిగి రావడం ప్రశ్నార్థకంగా మారింది. కొల్‌కతా ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఘటనపై ఆందోళనలు నిరసనలు జరుగుతుండగానే ఉత్తరాఖండ్‌లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళుతున్న నర్సుపై హత్యాచారం జరిగింది. మహిళలకు కనీస భద్రత లేని సమాజాన్ని నాగరికమైందని అనగలమా? ఆడపిల్లలపై అకృత్యాలకు తెగబడుతోన్న కీచకులను శిక్షించలేనప్పుడు అది చట్టబద్ధమైన పాలన అనగలమా? ఇది ఏ ఒక్కరి ప్రశ్నో కాదు దేశంలో జరుగుతున్న హత్యాచార ఘటనలపై ఎందరో మహిళలు అడుగుతున్న ప్రశ్నలు. 'అర్ధరాత్రి స్వతంత్రం అంధకార బంధురం/ అంగాంగం దోపిడైన కన్నతల్లి జీవితం/ ఇదే నేటి భారతం భరతమాత జీవితం' అంటాడు మహాకవి శ్రీశ్రీ. 'ఎఫ్‌బి వాల్‌పైనో, ఎక్స్ హ్యాండిల్‌లోనో స్పందిస్తే సమాధానం దొరకదు. మువ్వన్నెల జెండా రెపరెపలాడే వేళ ఈ హత్యాచారంపై స్వతంత్ర భారతం స్పందించాలని, నడివీధిలోకొస్తేనే పాలకుల్లో కదలిక వస్తుందని, అదీ అర్ధరాత్రి రోడ్డు ఎక్కి నిరసన తెలపాలని' కొల్‌కతాకు చెందిన 29 ఏళ్ల రిమ్‌జిమ్ సిన్హా పిలుపునిచ్చింది. సిన్హా పిలుపు సామాజిక మాధ్యమాల్లో జాతీయ గీతంలా మార్మోగింది. ఎందరో యువతీ యువకులు రోడ్డెక్కారు. మహిళలకు భద్రత కల్పించాలని దేశమంతా ఒక్కటిగా నినదిస్తోంది. కొల్‌కతా వీధుల్లో గొంతువిప్పిన నిరసన జ్వాలలు ఇప్పుడు దేశమంతా వెల్లువెత్తుతున్నాయి. 'అర్ధరాత్రి ఆడపిల్ల ఒంటరిగా సెమినార్ హాల్‌కి వెళ్లడం ఎందుకు?' అని స్వయానా ఆర్జీకార్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అంటే, 'పెందరాళే ఇంటికి చేరుకోక ఎందుకీ పెత్తనాలు' అని మరో పురుషపుంగవుడు సణిగితే, 'ఆడవాళ్లంతా రోడ్డెకుతున్నారు మంచిదే కానీ, మిమ్మల్ని మీ మొగుళ్లు కొడితే, మా పూచీకాదు' అని సాక్షాత్తూ ఆ రాష్ట్ర మంత్రే వాక్రుచ్చితే ఇలా నోరు పారేసుకున్నవారందరి మస్తిష్కాల మకిలి వదలగొడుతూ బాలికల నుంచి వృద్ధుల వరకూ అంతా పిడికిలి బిగించారు. తమ భద్రతపై నినదిస్తున్నారు. వీరికి జవాబు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వాలది. భారతావని ప్రగతిపథంలో దూసుకుపోవాలంటే మహిళా భాగస్వామ్యం పెరగాలి. పని ప్రదేశాల్లోనే కాదు, సురక్షితంగా ఇంటికి చేరగలిగే పరిస్థితి వుండాలి. లైంగిక వేధింపుల నిరోధక చట్టాన్ని సక్రమంగా అమలు చెయ్యాలి. అప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సాధికారమౌతుంది.